నిజం మా నైజం...!

RNI NO:TELTEL/2022/81794

# వాస్తవ తెలంగాణ

VASTHAVA TELANGANA DAILY

తెలుగు దినపత్రిక

PUBLISHED FROM: TELANGANA & ANDHRAPRADESH

www.vasthavatelangana.com | ఎడిటర్ : చింతల రామకృష్ణ | సంపుటి: 5 | సంచిక: 32 | గురువారం, 02 జూలై 2026 | పేజీలు - 8 | వెల : 3/-






# రేవంత్, భట్టి.. వేర్వేరు లెక్కలు

## ఎవరి లెక్కలు నిజం?

- శిల్పకళావేదిక సాక్షిగా రేవంత్, భట్టి విక్రమార్క అబద్ధాలు
- రైతుల కోసం ₹1.56 లక్షల కోట్లు ఖర్చు చేశామని భట్టి చెప్పారు
- ₹1.75 లక్షల కోట్లు ఖర్చు చేశామని రేవంత్ చెప్పారు
- మోసపూరిత హామీలపై చర్చకు సిద్ధం
- సవాల్ విసిరిన బీఆర్ఎస్ నేత హరీష్‌రావు

5

శిల్పకళావేదిక సాక్షిగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క వచ్చి అబద్ధాలు చెప్పారని మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత హరీష్ రావు విమర్శలు గుప్పించారు. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారెంటీలు, 420 హామీల వైఫల్యాల నుండి ప్రజల దృష్టి మళ్లించడానికే రేవంత్ రెడ్డి రైతుల పేరుతో కొత్త డ్రామాలకు తెరతీశారని మండిపడ్డారు. రైతు భరోసా పేరుతో కేవలం పబ్లిసిటీ స్టంట్లు చేయడం తప్ప, క్షేత్రస్థాయిలో అన్నదాతల అసలు సమస్యలను ఈ ప్రభుత్వం పూర్తిగా గాలికొదిలేసిందని ధ్వజమెత్తారు. ఒకే సభలో పక్కపక్కనే కూర్చున్న రేవంత్, భట్టి విక్రమార్క వేర్వేరు లెక్కలు చెప్పారని హరీశ్ ఎద్దేవా చేశారు. రైతుల కోసం ₹1.56 లక్షల కోట్లు ఖర్చు చేశామని భట్టి విక్రమార్క చెబితే... రేవంత్ రెడ్డి ఏకంగా ₹1.75 లక్షల కోట్లు ఖర్చు చేశామని చెప్పారని.. అసలు వీరిద్దరిలో ఎవరి లెక్కలు నిజమో చెప్పాలని నిలదీశారు. 2027 మార్చి వరకు వ్యవసాయ రంగానికి చేసిన మొత్తం బడ్జెట్ కేటాయింపులే సుమారు ₹82 వేల కోట్లు అయితే, 2026 జూన్ నాటికే లక్షన్నర కోట్లకు పైగా ఎలా ఖర్చు చేశారో సమాధానం చెప్పాలన్నారు.

# పేద ప్రజల చెంతకే ఖరీదైన వైద్య పరీక్షలు

**భూపాలపల్లి:వాస్తవ తెలంగాణ** ప్రజలకు అత్యాధునిక, నాణ్యమైన వైద్య సేవలను అందించడమే ధ్యేయంగా ప్రభుత్వం పని చేస్తోందని సీఎం రేవంత్ రెడ్డి అ న్నారు. మంగళవారం భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ప్రధాన ఆస్పత్రిలో హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, సీఎస్ఆర్ నిధులతో ఏర్పాటు చేసిన అత్యాధునిక ఎంఆర్ఐ యంత్రాన్ని సీఎం.. హైద రాబాద్ నుంచి వర్చువల్ విధానంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. జిల్లా స్థాయిలోనే ఎంఆర్ఐ సౌకర్యం అందుబాటులోకి రావడం వల్ల పేద ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందన్నారు. గతంలో ఇలాంటి ఖరీదైన వైద్య పరీక్షల కోసం పేదలు వరంగల్, హైదరాబాద్ వంటి సుదూర నగరాలకు వెళ్లాల్సి వచ్చేదని, దీనివల్ల వారికి సమయం, డబ్బు వృథా అయ్యేవని అన్నారు. ఇప్పుడు స్థానికంగానే ఈ సేవలు అందుబాటులోకి రావడం వల్ల సకాలంలో ఖచ్చితమైన వ్యాధి నిర్ధారణ జరిగి, మెరుగైన వైద్యం అందుతుందని తెలిపారు. ప్రజా వైద్య సేవల బలోపేతానికి సీఎస్ఆర్ నిధులతో ఎంఆర్ఐ యంత్రాన్ని ఏర్పాటు చేయడానికి ప్రత్యేక చొరవ



చూపిన జిల్లా కలెక్టర్ రాహుల్‌శర్మను, స్థానిక ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావును, ఇందుకు సహకరించిన హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ యాజమాన్యాన్ని సీఎం ప్రత్యేకంగా అభినందించారు. అనంతరం జిల్లా కలెక్టర్ రాహుల్‌శర్మ మాట్లాడుతూ.. హెచ్‌డీఎఫ్‌సీ సీఎస్ఆర్ నిధుల భాగస్వామ్యంతో ఈ అత్యాధునిక యంత్రాన్ని ఏర్పాటు చేయడం సంతోషకరమన్నారు. జిల్లా ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. రాబోయే రోజుల్లో ప్రభుత్వ ఆస్పత్రిలో వైద్య సేవలను మరింత మెరుగుపరిచేందుకు, మౌలిక వసతుల కల్పనకు అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీ, సీఎం సలహాదారు వేంరెడ్డి నరేందర్‌రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు, ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ చైర్మెన్ ఐత ప్రకాష్‌రెడ్డి, జిల్లా ప్రధాన ఆస్పత్రి పర్యవేక్షకులు డాక్టర్ రాజేంద్రప్రసాద్, జిల్లా వైద్యాధికారి డాక్టర్ మధుసూదన్, మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వెంకటేశ్వర్లు, శిక్షణా డిప్యూటీ కలెక్టర్ నవీన్‌రెడ్డి, మున్సిపల్ చైర్మెన్ బుర్ర కొమురయ్య, వైస్ చైర్మెన్ అంబాల శ్రీనివాస్, డిప్యూటీ సూపరింటెండెంట్ డాక్టర్ వెంకటరత్నం, హెచ్‌డీఎఫ్‌సీ జోనల్ హెడ్ జోష్ స్టెఫీన్, క్లస్టర్ హెడ్ రాజేష్, వైద్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఏజెన్సీలో అదనంగా 2000 ఇందిరమ్మ ఇళ్లు

- మంజూరు కోరుతూ మంత్రులకు ఎమ్మెల్యే బొజ్జు వినతి పత్రం

**ఉట్నూర్, వాస్తవ తెలంగాణ**

ఆదిలాబాద్ ఉమ్మడి జిల్లా ఉట్నూర్ ఐటీడీఏ ఏజెన్సీ ప్రాంతాల్లో ఇందిరమ్మ పథకం రెండో విడత కింద అదనంగా 2000 ఇందిరమ్మ గృహాలు మంజూరు చేయాలని కోరుతూ బుధవారం ఖానాపూర్ ఎమ్మెల్యే నిర్మల్ జిల్లా డీసీసీ అధ్యక్షులు వెడ్మ బొజ్జు పటేల్ ఆధ్వర్యంలో ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య భద్రాచలం ఎమ్మెల్యే తెల్ల వెంకటరావు కలిసి తెలంగాణ రాష్ట్ర సమాచార రెవెన్యూ గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తోపాటు శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్కకు వినతి పత్రం ఇచ్చినట్లు ఎమ్మెల్యేబొజ్జు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఇందిరమ్మ ఇళ్ల పథకం మొదటి విడతలో ఐటీడీఏ పరిధిలోని ఏజెన్సీ ప్రాంతాలకు అదనపు ఇళ్లను కేటాయించడం ద్వారా ఆదివాసి గిరిజన కుటుంబాల సొంతింటి కలను సాకారం చేసే దిశగా ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుందని, అందుకు రాష్ట్ర ప్రభుత్వానికి, మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలిపినట్లు పేర్కొన్నారు.



# కవిత పార్టీకి చిక్కులు!

## టీఆర్ఎస్ పేరు దక్కేనా?

- ఈసీకి పెద్ద ఎత్తున ఫిర్యాదులు
- అభ్యంతరాలపై వివరణ ఇస్తున్న టీఆర్ఎస్
- కొనసాగుతున్న ఉత్తర ప్రత్యుత్తరాలు



టీఆర్ఎస్ పేరుపై ఉత్కంఠ కొనసాగుతోంది. కల్వకుంట్ల కవిత ఏర్పాటు చేసిన తెలంగాణ రక్షణ సేన పార్టీపై కేంద్ర ఎన్నికల సంఘానికి అభ్యంతరాలు వెల్లువెత్తాయి. టీఆర్ఎస్ పేరును కేటాయించవద్దని దాదాపు 600 నుంచి 700 వరకు అభ్యంతరాలు ఈసీకి అందాయి. వీటిలో అధిక భాగం బీఆర్ఎస్ నాయకులు, శ్రేణులు, అనుచరులు పంపినవేనని సమాచారం. పలు అభ్యంతరాలపై వివరణ ఇచ్చిన టీఆర్ఎస్ ప్రతినిధులు మిగిలిన వాటినీ తమకు పంపితే సమాధానం ఇస్తామంటున్నారు. అభ్యంతరాలు, సమాధానాలు చూసి ఈసీ నిర్ణయం తీసుకోనుంది. ఈసీతో ఉత్తరప్రత్యుత్తరాలు సాగుతున్నాయని, త్వరలోనే సానుకూల స్పందన వస్తుందని టీఆర్ఎస్ ప్రతినిధులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

వాస్తవ తెలంగాణ

# ఏఐ, డేటా సెంటర్లు ఏర్పాటు చేయండి



**హైదరాబాద్: వాస్తవ తెలంగాణ** రాష్ట్రంలో అతిపెద్ద సమగ్ర డేటా సెంటర్, ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ (ఏఐ) మౌలిక సదుపాయాల క్యాంపస్‌ను ఏర్పాటు చేసే అవకాశాన్ని పరిశీలించాలని సీఎం ఏ రేవంత్‌రెడ్డి భారతీ ఎంటర్‌ప్రైజెస్ చైర్మెన్ సునీల్ భారతి మిట్టల్‌కు సూచించారు. సోమవారం నాడిక్కడి మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి సంస్థ (ఎమ్‌సీహెచ్చార్డీ)లోని బోధీ పెవిలియన్ లో మిట్టల్ సీఎంను మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సీఎం పలు అంశాలను ఆయనతో చర్చించారు. రాష్ట్రంలో ప్రభుత్వ విద్యలో తీసుకువస్తున్న సంస్కరణలను వివరించారు. నైపుణ్యాభివృద్ధి కోసం స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటు, ఐటీఐలను ఏటీసీ లు మార్పు, పాలిటెక్నిక్ కళాశాలను అభివృద్ధి వంటి పలు అంశాలను ప్రస్తావించారు. భారతి ఎంటర్‌ప్రైజెస్ ఆధ్వర్యంలో నిర్మితమవుతున్న చందన్‌వెల్లి డేటా సెంటర్ ప్రాజెక్టును వీలైనంత త్వరగా ప్రారంభించాలని కోరారు. హైదరాబాద్‌లో ఎయిర్‌టెల్ డిజిటల్, క్లౌడ్, సైబర్ సెక్యూరిటీ, ఏఐ కార్యకలాపాలపైన దృష్టి పెట్టాలన్నారు. భవిష్యత్ పెట్టుబడి అవకాశాలు, సమస్యలను పరిష్కారం కోసం రాష్ట్ర ప్రభుత్వంతో కలిసి పనిచేసేలా సీనియర్ ఎగ్జిక్యూటివ్‌ను నామినేట్ చేసి సమన్వయం చేసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా సునీల్ మిట్టల్ మాట్లాడుతూ భారతీ ఫౌండేషన్ ద్వారా ప్రభుత్వ పాఠశాలలు, ఏటీసీల్లో చదువుకునే విద్యార్థులకు స్కాలర్ షిప్ లు అందజేస్తామన్నారు. ఎయిర్ టెల్ కు హైదరాబాద్ రెండో హెడ్ క్వార్టర్ గా ఉంటుందని చెప్పారు. డేటా సెంటర్ల కెపాసిటీని మరింత పెంచడానికి ముందుకు వస్తామనీ, ఫైబర్ కనెక్టివిటీ మరింత పెంచుతామని హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కే రామకృష్ణారావు కూడా పాల్గొన్నారు.

# యువతకు తపస్వి రామ్‌రావ్ మహారాజ్ ఆశయాలు స్ఫూర్తి

**ఔరంగాబాద్ తండాలో భక్తిశ్రద్ధల మధ్య విగ్రహ ప్రతిష్ఠ.**
**ప్రత్యేక పూజల్లో పాల్గొన్న మాజీ డిప్యూటీ స్పీకర్ పద్మా దేవేందర్ రెడ్డి**





**వాస్తవ తెలంగాణ న్యూస్, మెదక్ టౌన్ :-** తపస్వి రామ్‌రావ్ మహారాజ్ సేవాభావం, ఆధ్యాత్మికత, మానవతా విలువలు నేటి యువతకు మార్గదర్శకమని మాజీ డిప్యూటీ స్పీకర్ ఎం. పద్మా దేవేందర్ రెడ్డి అన్నారు. హవేలీఘనపూర్ మండలం ఔరంగాబాద్ తండా గేట్ వద్ద బుధవారం శ్రీశ్రీశ్రీ తపస్వి రామ్‌రావ్ మహారాజ్, ప్రేమ్‌సింగ్ మహారాజ్ విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవం భక్తిశ్రద్ధల మధ్య ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా పద్మా దేవేందర్ రెడ్డి మాట్లాడుతూ.. సమాజంలో ఆధ్యాత్మిక చైతన్యాన్ని పెంపొందించడంలో తపస్వి రామ్‌రావ్ మహారాజ్ విశేష సేవలందించారని కొనియాడారు. సేవాభావం, క్రమశిక్షణ, మానవతా విలువలతో కూడిన ఆయన జీవితం యువతకు స్ఫూర్తిగా నిలుస్తుందని పేర్కొన్నారు. మహనీయుల ఆశయాలను ప్రతి ఒక్కరూ ఆచరణలో పెట్టి భావితరాలకు అందించాల్సిన బాధ్యత సమాజంపై ఉందన్నారు. అనంతరం గిరిజన మహిళలతో కలిసి పద్మా దేవేందర్ రెడ్డి సంప్రదాయ నృత్యంలో పాల్గొని సందడి చేశారు. ఆమెతో పాటు మహిళలు, యువత ఉత్సాహంగా నృత్యాలు చేయగా భక్తులు, స్థానికులు హర్షధ్వానాలతో అభినందించారు. ఈకార్యక్రమంలో హవెలిఘనపూర్ మండల పార్టీ అధ్యక్షులు సిహెచ్ శ్రీనివాస్ రెడ్డి, మెదక్ మున్సిపల్ మాజీ చైర్మన్ ఆరేళ్ల మల్లికార్జున్ గౌడ్ పట్టణ పార్టీ కన్వీనర్ కౌన్సిలర్ మామిళ్ల ఆంజనేయులు, కౌన్సిలర్ జుబెర్,నాయకులు రంజా నాయక్, పూల్ సింగ్, సూర్యం, శ్రీను నాయక్, మోహన్ నాయక్ రంజిత్ తరుణ్, రామచంద్ర రెడ్డి, సాప. సాయిలు, శ్రీహరి, నరేందర్ రెడ్డి,రాజు, యామిరెడ్డి, నరేందర్ నాయక్, గడ్డమీది కృష్ణ గౌడ్, మాయ. మల్లేశం, శ్రీనివాస్,శ్రీకాంత్ రెడ్డి సాయి,గ్రామ పెద్దలు, భక్తులు, వివిధ గ్రామాల ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# భూ భారతి దరఖాస్తుల పరిష్కారంలో వేగం పెంచాలి..ప్రజావాణి వినతులు పెండింగ్‌లో ఉండొద్దు

**పారదర్శక రెవెన్యూ పాలనకు ప్రాధాన్యం జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్**



**వాస్తవ తెలంగాణ న్యూస్,మెదక్ టౌన్ :-** రెవెన్యూ పాలనలో పారదర్శకత, జవాబుదారీతనంతో వ్యవహరిస్తూ ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ తహసీల్దారులను ఆదేశించారు. భూ భారతి, సాదా బైనామా, ప్రజావాణి పెండింగ్ దరఖాస్తులను నిర్దేశిత గడువులోగా పరిష్కరించాలని సూచించారు.సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో బుధవారం అదనపు కలెక్టర్ నగేష్, డీఆర్వో అంబదాస్ రాజేశ్వర్, నర్సాపూర్, తూప్రాన్ ఆర్డీవోలు, తహసీల్దారులతో కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. డివిజన్లు, మండలాల వారీగా భూ భారతి, సాదా బైనామా దరఖాస్తుల పురోగతిని సమీక్షించి, పెండింగ్ కేసుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. భూ భారతి పోర్టల్‌కు వచ్చిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో సమగ్రంగా పరిశీలించి త్వరగా పరిష్కరించాలని ఆదేశించారు. పట్టాదారు పాస్‌పుస్తకాలు, వారసత్వ హక్కుల నమోదు, సర్వే నంబర్ల వారీగా భూ రికార్డుల ధృవీకరణ అనంతరం నిబంధనల మేరకు నిర్ణయాలు తీసుకోవాలని సూచించారు. ప్రభుత్వ అవసరాలు, అభివృద్ధి పనులకు సంబంధించిన భూ సేకరణ ప్రక్రియను నిబంధనల ప్రకారం వేగవంతం చేయాలని చెప్పారు. సాదా బైనామా, ప్రజావాణి పెండింగ్ దరఖాస్తులను జాప్యం లేకుండా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో సంబంధిత ఆర్డీవోలు, తహసీల్దారులు పాల్గొన్నారు.

# మెదక్ జిల్లాలో నెలరోజుల పాటు పోలీసు యాక్ట్ అమలు శాంతిభద్రతల దృష్ట్యా పోలీసు ఆంక్షలు..




**వాస్తవ తెలంగాణ న్యూస్, మెదక్ టౌన్ :-** జిల్లా వ్యాప్తంగా శాంతిభద్రతల పరిరక్షణ దృష్ట్యా జులై 1 నుంచి 31వ తేదీ వరకు పోలీసు యాక్ట్--1861లోని సెక్షన్ 30, 30(ఎ) అమల్లో ఉంటాయని జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు బుధవారం ఒక ప్రకటన ద్వారా తెలిపారు. ఈ కాలంలో పోలీసుల ముందస్తు అనుమతి లేకుండా ధర్నాలు, రాస్తారోకోలు, నిరసనలు, ర్యాలీలు, బహిరంగ సభలు, సమావేశాలు నిర్వహించడం నిషేధమని స్పష్టం చేశారు.ప్రజల లేదా ప్రభుత్వ ఆస్తులకు నష్టం కలిగించే చట్టవ్యతిరేక చర్యలు, శాంతిభద్రతలకు విఘాతం కలిగించే ప్రయత్నాలను ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోమన్నారు. నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.జిల్లా ప్రజలు, ప్రజాప్రతినిధులు, వివిధ సంఘాల నాయకులు పోలీసు శాఖ చేపడుతున్న శాంతిభద్రతల చర్యలకు సహకరించాలని ఎస్పీ విజ్ఞప్తి చేశారు.

# రికార్డు స్థాయిలో ధాన్యం కొనుగోళ్లు 4.28 లక్షల మెట్రిక్ టన్నుల సేకరణ

**రైతుల ఖాతాల్లో రూ.1004.13 కోట్లు జమ**
**యాసంగిలో 1.18 లక్షల మెట్రిక్ టన్నులు అదనపు దిగుబడి**
**సమన్వయంతో విజయవంతంగా కొనుగోళ్లు పూర్తి చేసిన జిల్లా యంత్రాంగం జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్**

**వాస్తవ తెలంగాణ న్యూస్, మెదక్ ప్రతినిధి:-** మెదక్ జిల్లాలో యాసంగి ధాన్యం కొనుగోళ్లు రికార్డు స్థాయిలో పూర్తయ్యాయి. రైతులు, వివిధ ప్రభుత్వ శాఖలు, పోలీసు యంత్రాంగం సమన్వయంతో 4,28,361 మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరించినట్లు జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ తెలిపారు. గత ఏడాదితో పోలిస్తే 1.18 లక్షల మెట్రిక్ టన్నులు అధికంగా దిగుబడి నమోదైందన్నారు. 1,01,752 మంది రైతుల నుంచి ధాన్యం కొనుగోలు చేసి, వారి ఖాతాల్లో రూ.1004.13 కోట్లు జమ చేసినట్లు వెల్లడించారు. బుధవారం కలెక్టరేట్‌లో జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు, అదనపు కలెక్టర్ నాగేష్, అదనపు ఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్‌తో కలిసి ధాన్యం కొనుగోళ్లపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ. హమాలీల కొరత, రవాణా సమస్యలు, రైస్‌మిల్లుల్లో నిల్వ సామర్థ్యం లేకపోవడం, అకాల వర్షాలు, లోడింగ్--అన్‌లోడింగ్ ఇబ్బందులను అధిగమించి కొనుగోళు విజయవంతంగా పూర్తి చేశామని తెలిపారు. ఇదే అనుభవంతో వానాకాలం ధాన్యం కొనుగోళ్లకు ముందస్తు ప్రణాళిక రూపొందించాలని అధికారులను ఆదేశించారు. జిల్లాలో 533 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి, వాటిలో 305




పీఏసీఎస్, 185 ఐకేపీ, 43 డీసీఎంఎస్ కేంద్రాల ద్వారా సేకరణ చేపట్టినట్లు చెప్పారు. ఏప్రిల్ 10న ప్రారంభమైన కొనుగోళ్లు జూన్ 29తో ముగిశాయని తెలిపారు. జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు మాట్లాడుతూ.. అన్ని శాఖల సమన్వయంతో ధాన్యం కొనుగోళ్లు సాఫీగా పూర్తయ్యాయని అన్నారు. అదనపు కలెక్టర్ నాగేష్ మాట్లాడుతూ..కలెక్టర్ నిరంతర పర్యవేక్షణ, క్షేత్రస్థాయి సమీక్షలతో లక్ష్యాన్ని విజయవంతంగా సాధించామని తెలిపారు. అదనపు ఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్ మాట్లాడుతూ.. ధాన్యం సేకరణలో పోలీసు యంత్రాంగంతో పాటు రైతులు కూడా పూర్తి సహకారం అందించారని పేర్కొన్నారు. ఈసమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి అంబదాస్ రాజేశ్వర్, జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ అధికారి శ్రీనివాసరావు, ఆర్డీవోలు, సివిల్ సప్లై, వ్యవసాయ, రవాణా శాఖ అధికారులు, డీఎస్పీలు, సీఐలు, తహసీల్దార్లు, ఎస్ఐలు పాల్గొన్నారు.

# సదాశివపేట పట్టణంలోని జాతీయ వైద్యుల దినోత్సవంఎడ్ల బజార్ వీరశైవ లింగాయత్ సమాజం



**సదాశివపేట వాస్తవ తెలంగాణ న్యూస్** సంగారెడ్డి జిల్లా సదశివాపేట పట్టణంలో వారి ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి అధ్యక్షులు గంధిగా రాజు మాట్లాడుతూ ప్రాణాలను కాపాడే ప్రతి వైద్యుడు సమాజానికి నిజమైన సేవకుడు. అనారోగ్యంతో బాధపడుతున్న వారికి ఆశను, ఆరోగ్యాన్ని అందిస్తూ మానవత్వానికి ప్రతిరూపంగా నిలుస్తున్న వైద్యుల సేవలు ఎనలేనివి ప్రతి రోగిని తమ కుటుంబ సభ్యుడిగా భావించి అంకితభావంతో సేవలందిస్తున్న వైద్యులందరికీ జాతీయ వైద్యుల దినోత్సవం సందర్భంగా హృదయపూర్వక అభినందనలు మరియు శుభాకాంక్షలు వైద్యో నారాయణో హరిఅనే సూక్తికి తగినట్లుగా ప్రజల ఆరోగ్య పరిరక్షణ కోసం నిరంతరం శ్రమిస్తున్న ప్రతి వైద్యుడికి మా వందనాలు మీ సేవా తపన మరింత ఉన్నత శిఖరాలకు చేరాలని మీరు ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో ఉండాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నాము అన్నారు అనంతరం వీరశైవ లింగాయత్ ఎడ్ల బజార్ సభ్యులైనటువంటి డాక్టర్ చంద్రశేఖర్ గారిని డాక్టర్ శివరాజ్ గారిని డాక్టర్ సృజన్ డాక్టర్ శ్రావణి గార్లను సమాజం పక్షాన సత్కరించడం జరిగినది ఎల్ఈ కార్యక్రమంలో సమాజ సభ్యులు వీర మహేందర్, తేడిదల్లి బసవరాజు కసెట్టి రమేష్,షాబాద్ వీరన్న దేశెట్టి శేఖర్,దుద్దాల విశ్వనాథ్ సిందోల్ రవి,బిక్నూర్ సురేష్,దేశెట్టి మల్లు,ఖాళీగే వైద్యనాథ్, కొండాపురం చంద్రశేఖర్ బత్తుల అనిల్, కోట మల్లికార్జున్ ఈ కార్యక్రమంలోపాల్గొన్నారు.

# బాల కార్మిక రహిత జిల్లాగా తీర్చిదిద్దడమే లక్ష్యం

**బాల కార్మికులపై ఉక్కుపాదం. నేటి నుంచి 'ఆపరేషన్ ముస్కాన్**
**పనిలో పెడితే కేసులతో పాటు బైండ్ ఓవర్ జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు**

**వాస్తవ తెలంగాణ న్యూస్,మెదక్ టౌన్:-** బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనే లక్ష్యంగా జిల్లాలో జూలై



1 నుంచి 31 వరకు 'ఆపరేషన్ ముస్కాన్ నిర్వహిస్తున్నట్లు జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు తెలిపారు. బాల కార్మికులను పనిలో పెట్టుకున్న యజమానులపై కేసులు నమోదు చేయడంతో పాటు, గతంలో ఇదే నేరానికి పాల్పడి మళ్లీ చట్టాన్ని ఉల్లంఘించిన వారిపై బైండ్ ఓవర్ చర్యలు కూడా తీసుకుంటామని హెచ్చరించారు.బుధవారం జిల్లా పోలీసు కార్యాలయంలో వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు, పోలీసు అధికారులు, ఆపరేషన్ ముస్కాన్ బృంద సభ్యులతో నిర్వహించిన సమన్వయ సమావేశంలో ఆయన మాట్లాడారు. జిల్లాను బాల కార్మిక రహిత జిల్లాగా తీర్చిదిద్దేందుకు అన్ని ప్రభుత్వ శాఖలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.ఆపరేషన్ ముస్కాన్‌లో తప్పిపోయిన చిన్నారులు, అక్రమ రవాణాకు గురయ్యే ప్రమాదంలో ఉన్న పిల్లలు, బాల కార్మికులు, చదువు మానేసిన విద్యార్థులు, వేధింపులకు గురవుతున్న చిన్నారులను గుర్తించి రక్షించి, సంబంధిత శాఖల సమన్వయంతో పునరావాసం కల్పిస్తామని తెలిపారు.బాల కార్మికులను గుర్తించిన ప్రతి సందర్భంలో తప్పనిసరిగా ఆధారాలు సేకరించాలని, చదువు మానేసిన పిల్లలను తిరిగి పాఠశాలల్లో చేర్పించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. మండలాల వారీగా ఏర్పాటు చేసిన ప్రత్యేక బృందాలు బాలల న్యాయ చట్టాల ప్రకారం పకడ్బందీగా విధులు నిర్వహించాలని సూచించారు. ఈ సమావేశంలో అదనపు ఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్, డీఎస్పీలు ప్రసన్న కుమార్ తదితరులు, చైల్డ్ వెల్ఫేర్ కమిటీ సభ్యుడు ఉప్పాలయ్య, ఆరోగ్య, రెవెన్యూ శాఖల అధికారులు, ఎల్‌సీపీఓలు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, జిల్లా ఎస్‌హెచ్‌వోలు, సీఐలు, ఆపరేషన్ ముస్కాన్ బృంద సభ్యులు పాల్గొన్నారు.

# సింగాపురం బాధితులకు ముఖ్యమంత్రి సహాయనిది చెక్కులు అందించిన పామేనా భీమ్ భరత్..

**శంకర్ పల్లి వాస్తవ తెలంగాణ న్యూస్;** శంకర్ పల్లి మున్సిపల్ పరిధిలోని సింగాపురం వార్డులోని బాలన్న గారి రామచంద్రారెడ్డి, మహమ్మద్ షఫీ కి బుధవారం చేవెళ్ల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ పామేనా భీమ్ భరత్ ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద ప్రజలకు సీఎం సహాయనిధి రూపాయలు ఎంతో ఉపయోగపడతాయని అన్నారు. పేద ప్రజలు ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో శంకర్ పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ చందిప్ప సుధాకర్ రెడ్డి, నాయకులు పాల్గొన్నారు.



# ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేస్తున్న కేంద్ర ప్రభుత్వం




**సదాశివపేట వాస్తవ తెలంగాణ న్యూస్** సంగారెడ్డి జిల్లా సదాశివపేట మండలం తెలంగాణ రైతు సంఘం•ూ×ఖూ తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ఏఐఏ డబ్ల్యూ మద్దతుగా ఆత్మకూర్ గ్రామంలో ఉపాధి హామీ పథకాన్ని పరిరక్షించాలని కోరుతూ నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా తకులవివక్ష వ్యతిరేక పోరాట సంఘం మండల నాయకులు మహేష్ మాట్లాడుతూగ్రామీణ పేదల జీవనాధారమైన మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని కేంద్ర ప్రభుత్వం నిర్వీర్యం చేసే కుట్రను వెంటనే విరమించుకోవాలని డిమాండ్ చేశారు. ఉపాధి హామీ పథకానికి తగిన నిధులు విడుదల చేయకుండాపని దినాలను కుదిస్తూవేతనాల చెల్లింపులను నెలల తరబడి పెండింగ్‌లో పెట్టడం వల్ల గ్రామీణ కార్మికులు తీవ్ర ఆర్థిక సంక్షోభంలోకి నెట్టబడుతున్నారని విమర్శించారు. ఉ పాధి హామీ చట్టం పేదల హక్కు. దానిని నిర్వీర్యం చేయడం అంటే గ్రామీణ పేదలు జీవించే హక్కుపైనే దాడి చేయడమే అని అన్నారు. ప్రతి కుటుంబానికి 200 రోజుల పనిదినాలు కల్పించాలని, రోజుకు 800 కూలీ ఇవ్వాలని, పెండింగ్ లో వేతనాలను వెంటనే చెల్లించలని, పని కోరిన ప్రతి కార్మికుడికి చట్టప్రకారం 15 రోజుల్లో ఉపాధి కల్పించలని ఉపాధి హామీ పథకానికి తగిన బడ్జెట్ కేటాయించాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.కార్పొరేట్ సంస్థలకు లక్షల కోట్ల రూపాయల రాయితీలు ఇస్తున్న కేంద్ర ప్రభుత్వం గ్రామీణ పేదలకు కనీస ఉపాధి కల్పించడంలో మాత్రం నిర్లక్ష్యం ప్రదర్శించడం సిగ్గుచేటు అని విమర్శించారు.ఉపాధి హామీ పథకాన్ని బలోపేతం చేసి కార్మికుల హక్కులను కాపాడాలని, లేనిపక్షంలో ఉద్యమాలను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారుఈకార్యక్రమంలోనాయకులు బిక్షపతి నారాయణ రవి లక్ష్మీ రాములు సంజీవులు రత్నయ్య పోచయ్య ఉషాన్ మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తమ బోధనకు ఆకర్షితులై ప్రైవేట్ పాఠశాల నుండి ప్రభుత్వ పాఠశాలకు విద్యార్థులు మండల విద్యాధికారి ఎన్ శంకర్



**సదాశివపేట వాస్తవ తెలంగాణ న్యూస్** సంగారెడ్డి జిల్ల సదాశిపేట మండలంలోనినూతన ప్రాథమిక పాఠశాల బొబ్బిలిగామ గ్రామంబ ఎస్సీ కాలనీ ప్రభుత్వ పాఠశాలలో అందిస్తున్న నాణ్యమైన విద్య, ఉత్తమ బోధనా పద్ధతులు ఉపాధ్యాయుల అంకితభావం పట్ల ఆకర్షితులై ప్రైవేట్ పాఠశాలల నుండి పలువురు విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలలో చేరుతున్నారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి అనుగుణంగా బోధన, క్రమశిక్షణసృజనాత్మక అభ్యాస కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతోంది. వీటి ఫలితంగా తల్లిదండ్రులు ప్రభుత్వ పాఠశాలలపై విశ్వాసం పెంచుకుంటున్నారు. పాఠశాలలో ఐదు మంది విద్యార్థులను వివిధ ప్రైవేట్ పాఠశాల నుండి ప్రభుత్వ బాబిల్గామ పాఠశాలలో చేర్చారువిద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దేందుకు ఉపాధ్యాయులు చేస్తున్న కృషికి తల్లిదండ్రులు మరియు మండల విద్యాధికారి అభినందనలు తెలియజేశారు. మరింత మంది విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలల్లో చేరి నాణ్యమైన విద్యను పొందాలని పాఠశాల యాజమాన్యం కోరుతోంది. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి యన్ శంకర్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీమతి జలజ ఏ.ఏ.పి సి చైర్పర్సన్ తుల్జమ్మ విద్యార్థుల తల్లి జాహ్నవి మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా శేరిలింగంపల్లి టీయూడబ్ల్యూజే హెచ్-143 ప్రెసిడెంట్ ఉప్పరి రమేష్ సాగర్ జన్మదిన వేడుకలు..

**శేరిలింగంపల్లి వాస్తవ తెలంగాణ న్యూస్** , శేరిలింగంపల్లి : తెలంగాణ యూనియన్ వర్కింగ్ జర్నలిస్ట్ హెచ్ 143 శేరిలింగంపల్లి ప్రెస్ క్లబ్ ప్రెసిడెంట్ ఉప్పరి రమేష్ సాగర్ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా స్థానిక ప్రింట్ మరియు ఎలక్ట్రానిక్ మీడియా మిత్రులందరూ రమేష్ సాగర్ అన్నను శాలువాలతో, పూల బొకేలతో సన్మానించారు.. అనంతరం కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఆ దేవుడి



కృపాకటాక్షాలు ఎల్లప్పుడూ ప్రెసిడెంట్ రమేష్ సాగర్ పైన ఉండాలని మీడియా మిత్రులందరూ కోరారు. ఈ సందర్భంగా ప్రెసిడెంట్ రమేష్ సాగర్ గారు ప్రింట్ మరియు ఎలక్ట్రానిక్ మీడియా మిత్రులందరికీ కృతజ్ఞతలు తెలిపారు... ఎల్లవేళలా శేరిలింగంపల్లి లో మీడియా మిత్రులందరికీ ఏ సమయంలోనైనా అందరికీ అందుబాటులో ఉంటానని ఆయన అన్నారు. ఈ జన్మదిన వేడుకల్లో శేరిలింగంపల్లి ప్రింట్ మరియు ఎలక్ట్రానిక్ మీడియా మిత్రులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ పథకాన్ని యధావిధిగా కొనసాగించాలి

## విబి గ్రామ్ జి పథకాన్ని రద్దు చేయాలి
## సిఐటియు జిల్లా కార్యదర్శి మల్లేశం



**వాస్తవ తెలంగాణ న్యూస్ మెదక్ ప్రతినిధి ఆంజనేయులు** బుధవారం సిఐటియు రైతు సంఘం వ్యవసాయ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో కేంద్ర కమిటీ పిలుపుమేరకు మెదక్ పోస్ట్ ఆఫీస్ వద్ద నల్ల జెండాలతో నిరసన వ్యక్తం చేయడం జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి ూ. మల్లేశం మాట్లాడుతూ వామపక్ష పోరాటాల ఫలితంగా గ్రామీణ పేదలకు వందరోజుల ఉపాధి హామీ పథకం ఏర్పడిందని అన్నారు. 90% కేంద్రం నిధులు కేటాయిస్తూ పది శాతం రాష్ట్ర ప్రభుత్వం నిధులతో గ్రామీణ పేదలకు వంద రోజులు పని కల్పించడం జరుగుతుందని దాని ద్వారా పేదలు తమ జీవితాల్లో వెలుగులు తెచ్చుకుంటున్న సందర్భంలో కేంద్ర ప్రభుత్వం ఆ పథకాన్ని పరోక్షంగా నిర్వీర్యం చేయడానికి కుట్ర చేసిందని ఆరోపించారు. మహాత్మా గాంధీ పేరు తొలగించి వికసిత భారత్ గ్యారంటీ రోజ్ గార్ అభిజిత్ మిషన్ రూరల్ పేరు మార్చి కేంద్రం 60 శాతం నిధులు, రాష్ట్రం 40% నిధులతో పథకం నడపాలని నిబంధన పెట్టడం జరిగిందని అన్నారు. రాష్ట్రాల నిధుల లేమితో 40% కేటాయించలేక క్రమంగా ఉపాధి హామీ పథకాన్ని పేదలకు లేకుండా చేయడం జరుగుతుందని అన్నారు. ఈ పథకం రద్దుచేసి యధావిధిగా పాత జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని కొనసాగించాలని పట్టణ ప్రాంతాలలో ఉపాధి హామీ పథకాన్ని వర్తింపచేయాలని డిమాండ్ చేస్తూ సిఐటియు రైతు సంఘం వ్యవసాయ కార్మిక సంఘాలు దేశవ్యాప్తంగా అనేక పోరాటాలు నిర్వహిస్తుందని గుర్తు చేశారు. కేంద్ర ప్రభుత్వం తన నిర్ణయాన్ని మార్చుకునే వరకు ప్రజాసంఘాలను ప్రజాతంత్ర వాదులను కలుపుకొని ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్షురాలు బాలమణి వ్యవసాయ కార్మిక సంఘం కార్యదర్శి కె మల్లేశం, సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి సంతోష్ NPRD జిల్లా కార్యదర్శి యశోద నాయకులు దుర్గా లచ్చాగౌడ్ కవిత సత్యం అజయ్ నవీన్ సమ్రీన్ ఎలమ్మ నాగరాణి లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# పోలీసు వేషంలో దందా... నకిలీ కానిస్టేబుల్ అరెస్ట్

- –హాస్టల్‌లోకి చొరబడి యువతులను బెదిరించిన కేటుగాడు
- –వ్యభిచార కేసులు పెడతానంటూ నగదు వసూలు
- –పేట్ బషీరాబాద్ పోలీసులు చాకచక్యంగా ఛేదించిన కేసు
- –నిందితుడి వద్ద నగదు, పోలీసు యూనిఫాం, బైక్, మొబైల్ స్వాధీనం
- –ట్రాఫిక్ పోలీసుగా నటిస్తూ వాహనదారుల నుంచీ కూడా వసూళ్లు
- –నకిలీ పోలీసుల పట్ల అప్రమత్తంగా ఉండాలని ప్రజలకు సూచన

**కుత్బుల్లాపూర్, వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి దుర్గారావు....** పోలీసు కానిస్టేబుల్‌గా నటిస్తూ యువతులను, ప్రజలను బెదిరించి అక్రమంగా డబ్బులు వసూలు చేస్తున్న నకిలీ పోలీసును పేట్ బషీరాబాద్ పోలీసులు అరెస్టు చేశారు. సుదీర్ఘ విచారణ అనంతరం నిందితుడిని అదుపులోకి తీసుకుని అతని వద్ద నుంచి నగదు, పోలీసు యూనిఫాం, మొబైల్ ఫోన్, పల్సర్ మోటార్ సైకిల్, టాయ్ గన్ స్వాధీనం చేసుకున్నారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... సిద్ధిపేట జిల్లా ములుగు మండలం బండ మైలారం గ్రామానికి చెందిన పండి యాదగిరి అలియాస్ అనిల్ కుమార్ (25) ప్రస్తుతం సెక్యూరిటీ సూపర్వైజర్‌గా పనిచేస్తున్నాడు. గతంలో మహంకాళి ట్రాఫిక్ పోలీసుల వద్ద క్యాజువల్ లేబరర్‌గా పని చేసిన అనుభవంతో పోలీసుల వ్యవహారశైలిని గమనించిన అతడు, సులభంగా డబ్బు సంపాదించాలనే ఉద్దేశంతో పోలీసు యూనిఫాం, జెర్కిన్ సమకూర్చుకుని పోలీసుగా చలామణి అవుతున్నాడు. దుండిగల్ ప్రాంతంలోని ఓ బాలికల హాస్టల్‌లో గతంలోనూ ఇదే తరహాలో బెదిరించి డబ్బులు వసూలు చేసినట్లు విచారణలో తేలింది. అలాగే పేట్ బషీరాబాద్--మేడ్చల్ రహదారిపై ట్రాఫిక్ పోలీసుగా నటిస్తూ వాహనదారులను





ట్రాఫిక్ కేసుల పేరుతో బెదిరించి డబ్బులు వసూలు చేసినట్లు పోలీసులు గుర్తించారు. సుమారు పదిహేను రోజుల క్రితం సూచిత్రలోని మోనిడా శ్రీ గర్ల్స్ హాస్టల్ నిర్వాహకులను రాత్రి 10:30 గంటల తర్వాత హాస్టల్ నిర్వహించవద్దని హెచ్చరించిన నిందితుడు, జూన్ 29 రాత్రి మళ్లీ హాస్టల్‌కు వెళ్లి యువతులను వ్యభిచార కేసుల్లో ఇరికిస్తానంటూ బెదిరించాడు. వారి సెల్‌ఫోన్లు స్వాధీనం చేసుకుని ఫొటోలు తీసి, కేసులు నమోదు చేయకుండా ఉండాలంటే రూ.5 వేలివ్వాలని డిమాండ్ చేసి చివరకు రూ.2 వేల నగదు వసూలు చేసినట్లు పోలీసులు తెలిపారు. హాస్టల్ నిర్వాహకుడు గూడూరు విజయ్ కుమార్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన పేట్ బషీరాబాద్ పోలీసులు వేగంగా దర్యాప్తు చేపట్టి నిందితుడిని అరెస్టు చేశారు. అతని వద్ద నుంచి రూ.2 వేల నగదు, పోలీసు యూనిఫాం, ఖాకీ దుస్తులు, బెల్ట్, నేమ్‌ప్లేట్, జెర్కిన్, రెడ్‌మీ మొబైల్ ఫోన్, పల్సర్ మోటార్ సైకిల్, పౌచ్, టాయ్ గన్ స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసును కుత్బుల్లాపూర్ జోన్ డీసీపీ ఎన్. కోటి రెడ్డి, ఐపీఎస్ ఆదేశాల మేరకు, మేడ్చల్ ఏసీపీ శంకర్ రెడ్డి పర్యవేక్షణలో పేట్ బషీరాబాద్ పోలీసులు ఛేదించారు. ఈ నేపథ్యంలో ప్రజలకు పోలీసులు కొన్ని సూచనలు చేశారు. పోలీసులమంటూ వచ్చే వ్యక్తుల గుర్తింపు కార్డును తప్పనిసరిగా పరిశీలించాలని, అనుమానం కలిగితే వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌కు లేదా డయల్--100కు సమాచారం ఇవ్వాలని పోలీసులు విజ్ఞప్తి చేశారు.

# నిరుపేదలకు సీఎంఆర్ఎఫ్ భరోసా.. ఇద్దరికి రూ.6.50 లక్షల ఎల్ఓసీలు

- –ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ చొరవతో మంజూరు
- –చింతల్‌లో లబ్ధిదారులకు పత్రాల అందజేత
- –వైద్య చికిత్సకు ఆర్థిక చేయూత పార్టీ నాయకుల పాల్గొనిక

**కుత్బుల్లాపూర్, వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి దుర్గారావు...** ఆర్థిక ఇబ్బందులతో వైద్య చికిత్స పొందలేని నిరుపేదలకు ముఖ్యమంత్రి సహాయనిధి (సీఎంఆర్ఎఫ్) ద్వారా ఊరటనిచ్చేలా కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ శాసనసభాపక్ష విప్ కేపీ వివేకానంద్ చొరవతో ఇద్దరు లబ్ధిదారులకు రూ.6.50 లక్షల విలువైన ఎల్ఓసీలు మంజూరయ్యాయి. బుధవారం చింతల్‌లోని కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో పార్టీ నాయకులు లబ్ధిదారులకు ఎల్ఓసీ పత్రాలను అందజేశారు. మంజూరైన ఎల్ఓసీల్లో 127వ రంగారెడ్డి నగర్ డివిజన్ పంచశీల కాలనీకి చెందిన మధుస్మిత జెనా (తండ్రి సురేందర్ కుమార్ జెనా)కు రూ.1.50 లక్షలు, 131వ కుత్బుల్లాపూర్ డివిజన్ వెంకటేశ్వర కాలనీకి చెందిన ఎస్.వి. విజయలక్ష్మి (భర్త ఫ్రాన్సిస్)కు రూ.5 లక్షల ఎల్ఓసీ మంజూరైంది. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ,




నిరుపేదలకు నాణ్యమైన వైద్య సేవలు అందేలా ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ నిరంతరం కృషి చేస్తున్నారని తెలిపారు. అత్యవసర వైద్య అవసరాల కోసం ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా అందుతున్న ఆర్థిక సాయం అనేక కుటుంబాలకు ఆసరాగా నిలుస్తోందన్నారు. కార్యక్రమంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గ యూత్ అధ్యక్షుడు దూదిమెట్ల సోమేష్ యాదవ్, డివిజన్ అధ్యక్షుడు దేవరకొండ శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి సత్తిరెడ్డి, సీనియర్ నాయకులు కిషోర్ చారి, ఎండి. నజీరుద్దీన్, ఓంకార్ రెడ్డి, క్రాంతి యాదవ్, ఎర్వ సాయికిరణ్ (బంటీ), రమణారెడ్డి, ఆంజనేయులు, వెంకటేష్, నాగేష్, దిలీప్, మధుకర్ రెడ్డి, రవీందర్ రెడ్డి, రమణమూర్తి, సీతారామయ్య, రామకృష్ణ, లక్ష్మణ్ గౌడ్, అల్లావుద్దీన్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# స్వయం సహాయ మహిళలకు ఇందిరమ్మ మహిళా శక్తి చీరల పంపిణీ

-శ్రీరామ్‌నగర్‌లో ఘనంగా నిర్వహించిన పంపిణీ కార్యక్రమం
-ముఖ్య అతిథిగా పాల్గొన్న మేడ్చల్ డీసీసీ ఉపాధ్యక్షులు కూన శ్రీనివాస్ గౌడ్
-మహిళల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేస్తోందన్న శ్రీనివాస్ గౌడ్
-సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా ఎదగాలని మహిళలకు పిలుపు



**కుత్బుల్లాపూర్, వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి దుర్గారావు...** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం రోడా మేస్త్రి నగర్ డివిజన్ పరిధిలోని శ్రీరామ్‌నగర్‌లో రాష్ట్ర ప్రభుత్వం స్వయం సహాయ మహిళా సంఘాల సభ్యులకు అందిస్తున్న ఇందిరమ్మ మహిళా శక్తి చీరల పంపిణీ కార్యక్రమం బుధవారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి మేడ్చల్ డీసీసీ ఉపాధ్యక్షులు కూన శ్రీనివాస్ గౌడ్ ముఖ్య అతిథిగా హాజరై మహిళలకు చీరలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కూన శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మహిళల సంక్షేమం, సాధికారత, ఆర్థికాభివృద్ధికి అత్యంత ప్రాధాన్యత ఇస్తూ పలు సంక్షేమ పథకాలను సమర్థవంతంగా అమలు చేస్తోందన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం, స్వయం సహాయ సంఘాల సభ్యులకు వడ్డీ లేని రుణాలు, సబ్సిడీపై ఆర్టీసీ బస్సుల కల్పన వంటి పథకాల ద్వారా వారి ఆర్థిక పురోగతికి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను మహిళలు సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా మరింత బలోపేతం కావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మహిళా సంఘాల సభ్యులు రమణి, నిర్మల, మంజుల, కౌసల్యతో పాటు స్థానిక కాంగ్రెస్ నాయకులు సీహెచ్ బుచ్చిరెడ్డి, మధుసూదన్, రఘురెడ్డి, వెంకటేష్, బాలకృష్ణ, బలరాం, ఆసిఫ్ తదితరులు పాల్గొన్నారు.

# జూలై 5లోగా ఎఫ్ఆర్ఎస్ లైవ్ ఫోటో పూర్తి చేయాలి పెన్షన్ లబ్ధిదారులకు చివరి అవకాశం

మెదక్ మున్సిపల్ కమిషనర్ నవీన్



**వాస్తవ తెలంగాణ న్యూస్ మెదక్ టౌన్ :-** సామాజిక భద్రతా పెన్షన్లు పొందుతున్న లబ్ధిదారులు తప్పనిసరిగా ఎఫ్ఆర్ఎస్ (ఫేస్ రికగ్నిషన్ సిస్టమ్) ద్వారా లైవ్ ఫోటో నమోదు చేయించుకోవాలని మెదక్ మున్సిపల్ కమిషనర్ నవీన్ బుధవారం ఒక ప్రకటన ద్వారా సూచించారు. ప్రభుత్వం ఈ ప్రక్రియ పూర్తి చేసేందుకు జూలై 5, 2026 వరకు చివరిసారిగా గడువు పొడిగించిందని తెలిపారు. వృద్ధాప్య, వికలాంగ, చేనేత, వితంతు తదితర సామాజిక భద్రతా పెన్షన్లు పొందుతున్న లబ్ధిదారులందరికీ ఇప్పటికే వార్డు అధికారులు ద్వారా పలుమార్లు అవగాహన కల్పించినప్పటికీ, పట్టణంలో ఇంకా కొందరు లైవ్ ఫోటో నమోదు చేయించుకోలేదని పేర్కొన్నారు. గడువులోగా తమకు సంబంధించిన వార్డు అధికారిని సంప్రదించి ఎఫ్ఆర్ఎస్ లైవ్ ఫోటో ప్రక్రియను పూర్తి చేసుకోవాలని సూచించారు. జూలై 5 తర్వాత కూడా లైవ్ ఫోటో నమోదు చేయించుకోని లబ్ధిదారుల పెన్షన్లు ప్రభుత్వం నిబంధనల ప్రకారం రద్దయ్యే అవకాశం ఉందని పేర్కొన్నారు.

# అక్రమ షెడ్ల నిర్మాణం,అనుమతులకు విరుద్ధమైన నిర్మాణల్లో కీసర సర్కిల్ టాప్...

-చట్టాలను నిర్వీర్యం చేస్తున్న టౌన్ ప్లానింగ్ అధికారులు..
-ఫిర్యాదులు చేసినా స్పందన కరువు..

**కీసర సర్కిల్ వాస్తవ తెలంగాణ న్యూస్:** కీసర సర్కిల్ పరిధిలో ప్రభుత్వం అక్రమ నిర్మాణాల నియంత్రణకు కఠిన చర్యలు చేపడుతున్నట్లు ప్రకటిస్తున్నప్పటికి కీసర సర్కిల్ లో నీ కీసర లో భారీ షెడ్ల నిర్మాణం,బండ్లగుడ లో అనుమతులకు విరుద్ధంగా అక్రమ నిర్మాణాలు యథేచ్ఛగా కొనసాగుతున్నాయనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి. దమ్మాయిగూడ , కీసర డివిజన్ లలో ఎలాంటి అధికారిక అనుమతులు లేకుండానే షెడ్లు , అనుమతులు లేని నిర్మాణం జరుగుతుండగా, కీసర సర్కిల్ సంబంధిత అధికారులు ప్రేక్షకపాత్ర పోషిస్తున్నారని స్థానికులు ఆరోపి స్తున్నారు. స్థానికుల కథనం ప్రకారం నిర్మాణ దారులు పట్టపగలు నిబంధనలకు విరుద్ధంగా పనులు చేపడుతున్నప్పటికీ టౌన్ ప్లానింగ్ అధికారులు, కీసర సర్కిల్ యంత్రాంగం ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పలుమార్లు ఫోన్ లలో వాట్సప్ లో ఫిర్యాదులు చేసినా అధికారులు స్పందించకపోవడంతో అక్రమ నిర్మాణ దారులకు మరింత ధైర్యం వచ్చిందని స్థానికులు విమర్శిస్తున్నారు. ఈ నిర్మాణం కారణంగా రహదారుల ఆక్రమణ, డ్రైనేజీ వ్యవస్థకు




అంతరాయం, ప్రజల రాకపోకలకు ఇబ్బందులు, భవిష్యత్తులో భద్రతాపరమైన సమస్యలు తలెత్తే అవకాశం ఉందని వారు పేర్కొంటున్నారు. ప్రభుత్వ నిబంధనలను బేఖాతరు చేస్తూ నిర్మాణాలు సాగుతున్నా, సంబంధిత శాఖలు చర్యలు తీసుకోకపోవడంపై ప్రజలు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. అక్రమ నిర్మాణాలపై ప్రభుత్వం "జీరో టాలరెన్స్" విధానం అమలు చేస్తున్నట్లు చెబుతున్న నేపథ్యంలో క్షేత్రస్థాయిలో అధికారులు అదే స్థాయిలో చట్టాలను అమలు చేయడం లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి. కీసర లోని బొమ్మల రామారం రోడ్డు భారత్ పెట్రోల్ పంపు వెనకాల, డిజిటల్ ఐ కాన్ దగ్గర్లో జరుగుతున్న షెడ్ల నిర్మాణంపై మరియు బాండ్లగూడ లో అనుమతులకు విరుద్ధంగా నిర్మాణం చేస్తున్నా క్రమం లో ఉన్నతాధికారులు వెంటనే సమగ్ర విచారణ జరిపి, నిబంధనల ఉల్లంఘన జరిగి ఉంటే నిర్మాణాన్ని నిలిపివేసి బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. అలాగే ప్రజల ఫిర్యాదులను పట్టించుకోకుండా నిర్లక్ష్యం వహించిన అధికారుల బాధ్యతను కూడా నిర్ధారించి శాఖాపరమైన చర్యలు చేపట్టాలని కోరుతున్నారు. అక్రమ నిర్మాణాల విషయంలో చట్టాలు కఠినంగా ఉన్నప్పటికీ వాటి అమలులో అధికారుల అలసత్వం కొనసాగితే ప్రజల్లో విశ్వాసం దెబ్బతింటుందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ ఆరోపణలపై సంబంధిత అధికారులు ఎలా స్పందిస్తారనే అంశం ప్రస్తుతం స్థానికంగా చర్చనీయాంశంగా మారింది.

# బాధిత కుటుంబాలను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు

కాంగ్రెస్ కార్యకర్తలకు అండగా ఉంటానని భరోసా



**వాస్తవ తెలంగాణ న్యూస్,మెదక్ టౌన్:-** రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకుడు, మెదక్ మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు బుధవారం మెదక్ పట్టణంలో పర్యటించి పలువురు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తల కుటుంబాలను పరామర్శించారు. పట్టణంలోని 20వ వార్డు ఫతేనగర్‌లో కాంగ్రెస్ నాయకుడు దయాసాగర్ తండ్రి అనారోగ్యంతో ఉండటంతో ఆయనను పరామర్శించి కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. అనంతరం 15వ వార్డులోని కట్టకింద బస్తీలో కాంగ్రెస్ కార్యకర్త గోదాల బాలయ్య సతీమణి గోదాల గంగ మృతితో వారి కుటుంబ సభ్యులను ఓదార్చి సంతాపం తెలిపారు. 11వ వార్డులో మాజీ కౌన్సిలర్ ఎం.డి. సమియుద్దీన్ సోదరుడు మృతిచెందిన విషయం తెలుసుకుని వారి నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా మైనంపల్లి హనుమంతరావు మాట్లాడుతూ..బాధలో ఉన్న కుటుంబాలకు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని, కార్యకర్తలకు ఎలాంటి ఇబ్బంది వచ్చినా తాను అండగా నిలుస్తానని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# యాదాద్రి లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం చైర్మన్ గా

డాక్టర్ మన్నే సత్యనారాయణ రెడ్డి ని నియమించడం అభినందనీయం...
స్పెక్టరా లాబ్స్ అధినేత యువ పారిశ్రామిక వేత్త తొర్ర విష్ణు
పారిశ్రామిక వేత్తలకు పెద్ద పీట వేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



**కుత్బుల్లాపూర్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి దుర్గారావు...** మహబూబ్ నగర్ జిల్లాలోని గురుకుంట అనే చిన్న గ్రామంలో రైతు కుటుంబంలో జన్మించి కష్టపడి ఉన్నత చదువులు చదివి అంతర్జాతీయ ఫార్మా రంగంలో ఎన్నో విజయాలు స్వంతం చేసుకున్న పాలమూరు ముద్దుబిడ్డ , ఫార్మ దిగ్గజం , ఎం ఎస్ ఎన్ ల్యాబ్స్ అధినేత డాక్టర్ మన్నే సత్యనారాయణ రెడ్డి కి యాదాద్రి లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం చైర్మన్ గా ప్రభుత్వం నియమించింది . నిత్యం సామాజిక సేవా కార్యక్రమాలను నిర్వహించే గొప్ప మానవతావాది డాక్టర్ మన్నే సత్యనారాయణ రెడ్డిని యాదాద్రి దేవస్థానం చైర్మన్ గా బాధ్యతలు అప్పగించిన ప్రభుత్వానికి కుత్బుల్లాపూర్ కు చెందిన ప్రముఖ పారిశ్రామిక వేత్త తొర్ర విష్ణు ధన్యవాదాలు తెలిపారు . ఈ సందర్భంగా తొర్ర విష్ణు మాట్లాడుతూ ఎం ఎస్ ఎన్ ల్యాబ్స్ అధినేత డాక్టర్ మన్నే సత్యనారాయణ రెడ్డి ఎంతో కష్టపడి ఎదిగిన వ్యక్తుల్లో ఒకరని మహబూబ్ నగర్ జిల్లాకు చెందిన ఆయన మాలాంటి ఎంతోమందికి ఆదర్శమని అన్నారు . డాక్టర్ మన్నే సత్యనారాయణ రెడ్డి ప్రత్యక్షంగా 20 వేలకు పై చిలుకు మందికి , పరోక్షంగా లక్ష మందికి ఉపాధి కల్పిస్తున్న గొప్ప వ్యక్తి అని గతంలో రెడ్డీస్ ల్యాబ్ లో వారితో పనిచేసే అవకాశం రావడం అదృష్టంగా భావిస్తున్నానని అన్నారు . యాదగిరిగుట్ట లక్ష్మీ నరసింహస్వామి దేవస్థానం చైర్మన్ గా డాక్టర్ మన్నే సత్యనారాయణ రెడ్డిని నియమించినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి , మంత్రులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డికి , ఉత్తమ్ కుమార్ రెడ్డికి , కొండా సురేఖ కి , ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య కి , పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డికి , భువనగిరి శాసన సభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు . యాదాద్రి దేవస్థానానికి ధర్మకర్తలుగా నియామకం అయిన అందరికి పేరు పేరునా శుభాకాంక్షలు తెలిపారు .డాక్టర్ మన్నే సత్యనారాయణ రెడ్డి సారధ్యంలో ప్రసిద్ధ పుణ్యక్షేత్రం తిరుమల తిరుపతి దేవస్థానం లెక్క యాదాద్రి దేవస్థానం కూడా అంతే స్థాయిలో అభివృద్ధి చెందుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు .

# సబ్ జూనియర్ బాలికల ఫుట్‌బాల్ జిల్లా జట్టు ఎంపికలు



**వాస్తవ తెలంగాణ న్యూస్ మెదక్ టౌన్:-** తెలంగాణ ఫుట్‌బాల్ అసోసియేషన్ ఆదేశాల మేరకు ఉమ్మడి మెదక్, సంగారెడ్డి జిల్లాలకు చెందిన సబ్ జూనియర్ బాలికల ఫుట్‌బాల్ జిల్లా జట్టు ఎంపికలను బుధవారం మెదక్ అవుట్‌డోర్ స్టేడియంలో నిర్వహించారు. ఈ విషయాన్ని జిల్లా ఫుట్‌బాల్ అసోసియేషన్ కార్యదర్శి ఆర్. నాగరాజు తెలిపారు. ఎంపికల్లో ఉమ్మడి జిల్లాలకు చెందిన 110 మంది బాలికలు పాల్గొనగా, ప్రతిభ ఆధారంగా 18 మంది క్రీడాకారిణులతో జిల్లా జట్టును ఎంపిక చేసినట్లు చెప్పారు. ఎంపికైన జట్టు ఈ నెల 3 నుంచి 5వ తేదీ వరకు నిజామాబాద్ జిల్లాలో జరిగే రాష్ట్రస్థాయి సబ్ జూనియర్ బాలికల ఫుట్‌బాల్ ఛాంపియన్‌షిప్‌లో పాల్గొంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి మెదక్ జిల్లా ఫుట్‌బాల్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు రూపేందర్, శిక్షకులు కె. వినయ్ కుమార్, ప్రకాశ్ తదితరులు పాల్గొన్నారు.

# రేవంత్, భట్టి.. వేర్వేరు లెక్కలు

## ఎవరి లెక్కలు నిజం?

- శిల్పకళావేదిక సాక్షిగా రేవంత్, భట్టి విక్రమార్క అబద్ధాలు
- రైతుల కోసం ₹1.56 లక్షల కోట్లు ఖర్చు చేశామని భట్టి చెప్పారు
- ₹1.75 లక్షల కోట్లు ఖర్చు చేశామని రేవంత్ చెప్పారు
- మోసపూరిత హామీలపై చర్చకు సిద్ధం
- సవాల్ విసిరిన బీఆర్ఎస్ నేత హరీష్‌రావు



**వాస్తవ తెలంగాణ** :శిల్పకళావేదిక సాక్షిగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క పచ్చి అబద్ధాలు చెప్పారని మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత హరీష్ రావు విమర్శలు గుప్పించారు. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారెంటీలు, 420 హామీల వైఫల్యాల నుండి ప్రజల దృష్టి మళ్లించడానికే రేవంత్ రెడ్డి రైతుల పేరుతో కొత్త డ్రామాలకు తెరతీశారని మండిపడ్డారు. రైతు భరోసా పేరుతో కేవలం పబ్లిసిటీ స్టంట్లు చేయడం తప్ప, క్షేత్రస్థాయిలో అన్నదాతల అసలు సమస్యలను ఈ ప్రభుత్వం పూర్తిగా గాలికొదిలేసిందని ధ్వజమెత్తారు. ఒకే సభలో పక్కపక్కనే కూర్చున్న రేవంత్, భట్టి విక్రమార్క వేర్వేరు లెక్కలు చెప్పారని హరీశ్ ఎద్దేవా చేశారు. రైతుల కోసం ₹1.56లక్షల కోట్లు ఖర్చు చేశామని భట్టి విక్రమార్క చెబితే... రేవంత్ రెడ్డి ఏకంగా ₹1.75 లక్షల కోట్లు ఖర్చు చేశామని చెప్పారని.. అసలు వీరిద్దరిలో ఎవరి లెక్కలు నిజమో చెప్పాలని నిలదీశారు. 2027 మార్చి వరకు వ్యవసాయ రంగానికి చేసిన మొత్తం బడ్జెట్ కేటాయింపులే సుమారు ₹82 వేల కోట్లు అయితే, 2026 జూన్ నాటికే లక్షన్నర కోట్లకు పైగా ఎలా ఖర్చు చేశారో సమాధానం చెప్పాలన్నారు.

### మోసపూరిత హామీలపై చర్చకు సిద్ధం

ఎన్నికల సమయంలో షరతులు లేని ₹2 లక్షల రుణమాఫీ అని ఓట్లు దండుకుని, తీరా అధికారంలోకి వచ్చాక కేవలం స్వల్పకాలిక రుణాలకే అది వర్తిస్తుందని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు చెప్పడం రైతులను నిలువునా ముంచడమేనని మాజీ మంత్రి హరీష్‌రావు అన్నారు. ఇకనైనా ఫేక్ ప్రచారాలు ఆపి, రైతులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని, లేనిపక్షంలో అన్నదాతలే కాంగ్రెస్ ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. రేవంత్ రెడ్డి చేసిన రైతు మోసాలపై అసెంబ్లీతో పాటు ఏ వేదికపైనైనా చర్చకు తాము సిద్ధమంటూ సవాల్ విసిరారు.

# ఇందిరమ్మ ఇల్లు ప్రారంభించిన పీసీసీ సభ్యులు..



**నారాయణఖేడ్ వాస్తవ తెలంగాణ న్యూస్** సిర్గాపూర్ మండలంలోని వాసర్ గ్రామానికి చెందిన మండపతి నాగయ్యస్వామి నూతన ఇందిరమ్మ ఇంటిని పీసీసీ సభ్యులు శ్రీనివాస్ కాంగ్రెస్ నాయకులతో కలిసి బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం ప్రతి నిరుపేద కుటుంబానికి సొంత ఇంటి కలను సాకారం చేయాలనే లక్ష్యంతో ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని అమలు చేస్తోందన్నారు. అలాగే పేద ప్రజల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని ఉచిత సన్నబియ్యం సహా పలు సంక్షేమ పథకాలను అమలు చేస్తూ వారి జీవన ప్రమాణాలను మెరుగుపరచేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని పేర్కొన్నారు. కార్యక్రమంలో శివాజీ పటేల్, గ్రామ సర్పంచ్ హన్మంత్, జగదీశ్, దివాకర్, బాబురావు, వెంకటరెడ్డి, అంతు పటేల్, కల్లాయస్వామి తదితరులు పాల్గొన్నారు

# ఓటర్ల జాబితా సవరణ పై బి.ఎల్.ఎలు అప్రమత్తంగా ఉండాలి- నీలం మధు ముదిరాజ్






**పటాన్ చెరు వాస్తవ తెలంగాణ** ప్రజాస్వామ్యంలో అత్యంత కీలకమైన ఓటు హక్కు నమోదు, ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియలో బూత్ లెవెల్ ఏజెంట్లు అత్యంత అప్రమత్తంగా వ్యవహరించాలని మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి నీలం మధు ముదిరాజ్ పిలుపునిచ్చారు. బుధవారం పటాన్ చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కాటా శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో రామచంద్రపురం బాలాజీ గార్డెన్స్ లో నిర్వహించిన ఓటర్ల జాబితా ప్రత్యేక ముసాయిదా సవరణ అవగాహన సదస్సులో ఆయన పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర కార్మిక, ఉపాధి, గనులు మరియు భూగర్భ వనరుల శాఖ మంత్రి డాక్టర్ గడ్డం వివేక్ వెంకటస్వామి ముఖ్య అతిథిగా హాజరై, సదస్సును ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి వివేక్ వెంకటస్వామి మాట్లాడుతూ, ఓటర్ల జాబితాలో ఎలాంటి అక్రమాలకు తావులేకుండా పారదర్శకంగా మార్పులు చేర్పులు జరగాలని సూచించారు. బూత్ స్థాయి అధికారులు ఇంటింటికీ వెళ్లి ఓటర్ల వివరాలను సేకరించే క్రమంలో పొరపాట్లు జరగ కుండా చూసే బాధ్యత బూత్ లెవెల్ ఏజెంట్ల పై ఉందన్నారు. మరణించిన వారి పేర్లు, ఒకే పేరుతో రెండు చోట్ల ఉన్న బోగస్ ఓట్లను గుర్తించి జాబితాను ప్రక్షాళన చేయాలని అధికారులకు, ప్రతినిధులకు దిశానిర్దేశం చేశారు. అలాగే 18 ఏళ్లు నిండిన యువతీ యువకులు ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదయ్యేలా చొరవ చూపాలని పిలుపునిచ్చారు. అనంతరం నీలం మధు ముదిరాజ్ మాట్లాడుతూ, కేంద్ర ఎన్నికల సంఘం ప్రతిష్టాత్మ కంగా చేపట్టిన ఈ 'ఎస్ ఐ ఆర్' ప్రక్రియపై ప్రతి ఒక్కరికీ పూర్తి అవగాహన ఉండాలన్నారు. రాబోయే ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని నియోజకవర్గంలో ప్రతి బూత్ పరిధిలో ఓటర్ల జాబితా పక్కాగా ఉండాలని, ఇందులో బూత్ లెవెల్ ఏజెంట్ల పాత్ర ఎంతో కీలకమని స్పష్టం చేశారు. క్షేత్రస్థాయిలో బి.ఎల్.ఓలతో సమన్వయం చేసుకుంటూ, అర్హులైన ఏ ఒక్కరూ ఓటు హక్కు కోల్పోకుండా నిరంతరం అప్రమత్తంగా ఉండాలని పార్టీ శ్రేణులను కోరారు. ప్రజల్లో కూడా ఈ ప్రక్రియపై విస్తృత ప్రచారం కల్పించి, తమ ఓటు వివరాలను సరిచూసుకునేలా అవగాహన కల్పించాలన్నారు. ఈ అవగాహన సదస్సులో ఎస్ ఐ ఆర్ ఫారాల భర్తీ, ఆన్‌లైన్ మరియు ఆఫ్‌లైన్ దరఖాస్తుల పరిశీలన, తదితర సాంకేతిక అంశాలపై ప్రతినిధులకు సమగ్రంగా వివరించారు ఈ కార్యక్రమంలో డిసిసి అధ్యక్షులు నిర్మల జగ్గారెడ్డి, పీసీసీ కోఆర్డినేటర్ వెన్నెల, పీసీసీ వైస్ ప్రెసిడెంట్ గాలి అనిల్ కుమార్, మహిళా కాంగ్రెస్ అధ్యక్షులు కాట సుధా, కార్పొరేటర్ పుష్ప నగేష్ యాదవ్, కాంగ్రెస్ నాయకులు, శ్రేణులు పాల్గొన్నారు.

# 70 ఏళ్ల ప్రభుత్వ గుడిసె కూల్చివేతపై వివాదం

## పోలీస్ స్టేషన్‌లో గ్రామస్తుల ఫిర్యాదు



**వాస్తవ తెలంగాణ న్యూస్,మెదక్ టౌన్ :-** మెదక్ మండలం మాచవరం గ్రామంలో సుమారు 70 సంవత్సరాల చరిత్ర కలిగిన ప్రభుత్వ గుడిసెను కూల్చివేయడంపై గ్రామస్తులు పోలీసులను ఆశ్రయించారు. ఘటనపై విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని కోరుతూ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.గ్రామస్తుల వివరాల ప్రకారం.. అసెస్‌మెంట్ నంబర్--650తో ఉన్న ఈ ప్రభుత్వ గుడిసెను గతంలో గ్రామ కచేరీగా వినియోగించేవారు. అనంతరం గ్రామ ప్రజలు బస్‌స్టాండ్‌గా ఉపయోగించుకుంటూ వచ్చారు. గ్రామ చరిత్రకు, సామాజిక అవసరాలకు ప్రతీకగా నిలిచిన ఈ నిర్మాణాన్ని ఉద్దేశపూర్వకంగా కూల్చివేయడం వల్ల గ్రామస్తుల మనోభావాలు దెబ్బతిన్నాయని వారు ఆవేదన వ్యక్తం చేశారు.ఈ గుడిసెతో తమ చిన్ననాటి జ్ఞాపకాలు ముడిపడి ఉన్నాయని, గ్రామానికి గుర్తింపుగా ఉన్న ప్రభుత్వ ఆస్తిని ధ్వంసం చేయడం బాధాకరమన్నారు. ఈ విషయాన్ని గతంలోనే పంచాయతీ కార్యదర్శి దృష్టికి తీసుకెళ్లినా ఎలాంటి చర్యలు చేపట్టలేదని ఆరోపించారు.కూల్చివేసిన ప్రభుత్వ గుడిసెను యథాతథంగా పునర్నిర్మించడంతో పాటు ఘటనకు బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# గీతం 17వ గ్రాడ్యుయేషన్ డే ఆగస్టు 1న



**పటాన్ చెరు వాస్తవ తెలంగాణ** గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం, హైదరాబాదు తన విద్యార్థుల విద్యా ప్రయాణంలో ఒక కీలక ఘట్టాన్ని సూచించే 17వ పట్టభద్రుల ప్రదానోత్సవం (గ్రాడ్యుయేషన్ డే)ను ఆగస్టు 1, 2026న (శనివారం) నిర్వహించనున్నారు. ఈ విషయాన్ని గీతం రిజిస్ట్రార్ డాక్టర్ డి. గుణశేఖరన్ బుధవారం విడుదల చేసిన ఒక పత్రికా ప్రకటనలో వెల్లడించారు. 2025-26 విద్యా సంత్సరంలో అండర్ గ్రాడ్యుయేట్ (యూజీ), పోస్ట్ గ్రాడ్యుయేట్ (పీజీ), పీహెచ్.డీ. కోర్సులను విజయవంతంగా పూర్తిచేసిన విద్యార్థులు ఈ పట్టభద్రులు ప్రదానోత్సవంలో పాల్గొనడానికి అర్హులని తెలియజేశారు. ఇంజనీరింగ్, మేనేజ్ మెంట్, సైన్స్, ఫార్మసీ, హ్యుమానిటీస్, ఆర్కిటెక్చర్ వంటి వివిధ విభాగాలకు చెందిన పట్టభద్రులు తమ విద్యాపరమైన విజయాలను వేడుకగా జరుపుకోవడానికి ఈ కార్యక్రమం వేదిక కానుందన్నారు.అర్హులైన విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొనడానికి 2026, జూలై 3 నుంచి 17వ తేదీ వరకు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. పేర్ల నమోదు (రిజిస్ట్రేషన్), స్నాతకోత్సవానికి సంబంధించిన సమగ్ర వివరాలు, మార్గదర్శకాల కోసం విద్యార్థులు గీతం అధికారిక వెబ్ సైట్ ఞఞఞ.స్త్రఙఖఎ.వసబ ను సందర్శించాలన్నారు.తమ వృత్తిపరమైన, వ్యక్తిగత జీవితాలలో తదుపరి దశను ప్రారంభించబోతున్న విద్యార్థులకు, యూనివర్సిటీ నాయకత్వం, అధ్యాపకులు, తల్లిదండ్రులు, ప్రముఖ అతిథుల సమక్షంలో తమ విద్యాపరమైన విజయాలను గుర్తుచేసుకునే అవకాశాన్ని ఈ పట్టభద్రుల ప్రదానోత్సవం కల్పిస్తుందని ఆ ప్రకటనలో పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో యువ నాయకులు ప్రవీణ్ రెడ్డి, కాలనీవాసులు, సీకేజీ యువసేన సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఓటరు జాబితా సవరణలో పారదర్శకతకు ప్రాధాన్యం

-ఎస్ఐఆర్ కార్యక్రమాన్ని పరిశీలించిన పుప్పాల భాస్కర్
-బీఎల్ఓలు ఇంటింటికీ వెళ్లి సమగ్రంగా నమోదు చేపట్టాలి
-ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత విలువైనదని వ్యాఖ్య



**కుత్బుల్లాపూర్, వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి దుర్గారావు...** కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని 129వ డివిజన్ టి ఎస్ ఐ ఐ సి కాలనీలో కొనసాగుతున్న ప్రత్యేక ఓటరు జాబితా సవరణ కార్యక్రమం ను కుత్బుల్లాపూర్ డివిజన్ బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు పుప్పాల భాస్కర్ బుధవారం బూత్ లెవెల్ అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన బీఎల్ఓలతో మాట్లాడుతూ, ఓటరు నమోదు ప్రక్రియను ఇంటింటికీ వెళ్లి పారదర్శకంగా, నిబంధనలకు అనుగుణంగా నిర్వహించాలని సూచించారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించేలా చర్యలు తీసుకోవడంతో పాటు, ఓటరు జాబితాలో ఖచ్చితత్వం ఉండే విధంగా అవసరమైన వివరాలను సేకరించాలని అధికారులకు సూచించారు. ప్రజలు బీఎల్ఓలు అందజేస్తున్న ఎన్యుమరేషన్ ఫారాలను పూర్తి వివరాలతో సక్రమంగా నింపి తిరిగి సమర్పించాలని పుప్పాల భాస్కర్ కోరారు. ముఖ్యంగా 18 సంవత్సరాలు పూర్తి చేసుకున్న యువత ఈ అవకాశాన్ని వినియోగించుకుని కొత్త ఓటరుగా నమోదు చేసుకోవాలని పిలుపునిచ్చారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు హక్కు అత్యంత విలువైనదని పేర్కొన్న ఆయన, ప్రతి పౌరుడు ఓటరు జాబితాలో తన పేరు నమోదు అయ్యేలా బాధ్యతతో వ్యవహరించాలని, ప్రత్యేక ఓటరు సవరణ కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో ప్రజలందరూ భాగస్వాములు కావాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ నాయకులు రోషన్, నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# కుషాయిగూడ పోలీస్ స్టేషన్ పరిధిలో కొత్తగా నిర్మిస్తున్న బిల్డింగ్ పై నుండి పడి కూలి మృతి



**కాప్రా మండలం వాస్తవ తెలంగాణ న్యూస్/** మేడ్చల్ జిల్లా కాప్రా మండలం రణస్థల శంకర్ రావు తండ్రి దిల్లేశ్వరరావు వయసు 40 సంవత్సరాలు వృత్తి రోజువారీ కూలీ నివాసం నియర్ నోమ ఫంక్షన్ హాల్ శాంతినగర్ మల్లాపూర్, సొంత చిరునామా: బట్టి సిరిపూర్ గోసాని బ్లాక్ గజపతి డిస్ట్రిక్ట్ ఒడిశా స్టేట్ తెలిపినది ఏమనగా గత 20 సంవత్సరాల క్రితం తన ఫ్యామిలీ ఉపాధి నిమిత్తం హైదరాబాద్ కి వచ్చి స్థిరపడింది. తాను తన అన్న ఆయన రణస్థల కృష్ణారావు తండ్రి దిల్లేశ్వరరావు వయసు 40 సంవత్సరాలు ఇరువురు కలిసి గోవా కర్రలు కట్టే పని చేస్తుంటారు . తేదీ 01.07. 2026 నాడు ఉదయం అందాజ 9:30 నిమిషాలకు కైలాసగిరి అంబేద్కర్ స్టాచ్ మీసేవ ఎదురుగా కొత్తగా నిర్మిస్తున్న బిల్డింగ్కి పరాంజా /గోవా కర్రలు కట్టే పని నిమిత్తం వారిని పిలువగా ఫిర్యాదుదారు, అతని అన్న మరియు అతని బాబాయి కలిసి పని కి వెళ్ళినారు కాగా ఉదయం అందాజా 11 గంటల పది నిమిషాల సమయంలో తాను తన అన్న కృష్ణారావు కలిసి సెకండ్ ఫ్లోర్లో గోవాకర్రలు కట్టడానికి కర్రపై నిలపడగా అంతలో తడి కర్రలు కరెంటు వైర్లకి తగిలి పవర్ సప్లై జరిగినది. దాంతో ఫిర్యాదుదారు పక్కన ఉన్న బిల్డింగ్ పైకి దూకేశాడు కానీ అతని అన్న కృష్ణారావు రెండవ ఫ్లోర్ నుండి కింద పడిపోగా అతని తల వెనుక భాగంలో బలమైన రక్త గాయం అయ్యి అక్కడికక్కడే మరణించాడు. ఇంటి ఓనర్ ఎలాంటి ప్రికాషన్స్ తీసుకోకుండా నిర్లక్ష్యంతో వారిని పనికి పిలవడం వల్లనే ఇట్టి ఘటన జరిగింది కావున అట్టి బిల్డింగ్ ఓనర్ పై తగు చర్య తీసుకోగలరని ఫిర్యాదు దారు తెలిపినాడు ఇట్టి ఫిర్యాదు పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నాము అని పోలీస్ అధికారులు తెలిపారు.

# సిపిఐ ఆధ్వర్యంలో స్పెషల్ ఇంటెన్సివ్ రివిషన్ సంబంధించిన వాల్ పోస్టర్లు విడుదల

**సిపిఐ బాచుపల్లి మండల కార్యదర్శి పాలభిందెల శ్రీనివాస్**



**నిజాంపేట్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి దుర్గారావు..** సిపిఐ ఆధ్వర్యంలో స్పెషల్ ఇంటెన్సివ్ రివిషన్ కు సంబందించిన వాల్ పోస్టర్లు నిజాంపేట్లో విడుదల చేయడం జరిగింది. అనంతరం సిపిఐ మండల కార్యదర్శి పాలభిందెల శ్రీనివాస్ ప్రతి ఇరవై సంవత్సరాలకు కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్వహించే ప్రోగ్రాం సర్ అని అన్నారు. కానీ కేంద్ర ప్రభుత్వంలో ఉన్న బీజేపీ పార్టీ ఓట్ల ఏరువేత పేరుతో ఓట్లను దొంగతనం చేస్తున్నది అని అన్నారు. అందుకే ప్రజలు అప్రమత్తంగా ఉండి ఓటు హక్కును కాపాడుకోవాలని వారు గుర్తు చేశారు. సర్ కార్యక్రమనికి సరైన ప్రచారం చేయటంలో ప్రభుత్వలు వైఫల్యం చెందుతున్నాయి అని వారు అన్నారు. చాలా మందికి సర్ పైన సరైన అవగాహనా లేదు అని ఇంటింటికి వెళ్లి అప్లికేషన్ ఫారాలు పంచె బిఎల్ఓ ఫారాలు ఇచ్చి వెళ్తున్నారు తప్ప ప్రజలకు సరైన అవగాహనా చేయడం లేదు అని వారు అన్నారు. కనుక ప్రజలకు సరైన అవగాహనా కలిపించే బాధ్యత ప్రభుత్వల పై వుంది. అని, పెద్ద ఎత్తున ప్రచారం చేయాలనీ వారు సూచించారు. ఈ కార్యక్రమంలో పొన్నకంటి దస్తగిరి, నర్సమ్మ, అమృత, నాగమణి, ముత్యాలు, సత్తమ్మ, లక్ష్మి, అమృత తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ చట్టాన్ని బలోపేతం చేయాలి

-కొత్త పథకం ప్రతిపాదనను ఉపసంహరించుకోవాలని సీఐటీయూ డిమాండ్
-బాచుపల్లిలో ధర్నా.. కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం
-డిమాండ్లు నెరవేరకుంటే ఉద్యమాలు ఉద్ధృతం చేస్తామని హెచ్చరిక



**బాచుపల్లి, వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి దుర్గారావు** మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని కొనసాగిస్తూ మరింత బలోపేతం చేయాలని, దాని స్థానంలో కొత్త పథకాన్ని తీసుకురావాలనే ప్రతిపాదనను వెంటనే ఉపసంహరించుకోవాలని కోరుతూ కార్మిక సంఘం ఆధ్వర్యంలో బుధవారం బాచుపల్లి మండలంలోని ప్రగతి నగర్ ఏనుగుల బొమ్మ చౌరస్తా వద్ద ధర్నా నిర్వహించారు. అనంతరం కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేసి నిరసన తెలిపారు. ఈ కార్యక్రమానికి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎర్ర అశోక్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. మండల కన్వీనర్ రాథోడ్ సంతోష్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఎర్ర అశోక్ మాట్లాడుతూ, గ్రామీణ పేదలు, వ్యవసాయ కార్మికులు, మహిళలు, దళితులు, ఆదివాసీలు, ఇతర బలహీన వర్గాలకు ఉపాధి భద్రత కల్పిస్తున్న ఉపాధి హామీ చట్టం దేశంలో అత్యంత కీలకమైన సంక్షేమ చట్టమని అన్నారు. దశాబ్దాల పోరాట ఫలితంగా సాధించిన ఈ హక్కును బలహీనపరిచే చర్యలు గ్రామీణ కుటుంబాల జీవనోపాధిపై తీవ్ర ప్రభావం చూపుతాయని పేర్కొన్నారు. చట్టాన్ని రద్దు చేయడం లేదా కొత్త పథకంతో భర్తీ చేయడం కాకుండా తగిన నిధులు కేటాయించడం, అందరికీ పని కల్పించడం, సకాలంలో వేతనాలు చెల్లించడం, పనిదినాలను పెంచడం వంటి చర్యల ద్వారా ఉపాధి హామీ చట్టాన్ని మరింత బలోపేతం చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఉపాధి హామీపై దాడి గ్రామీణ ఆర్థిక వ్యవస్థను దెబ్బతీస్తుందని, వ్యవసాయ సంక్షోభాన్ని మరింత తీవ్రతరం చేస్తుందని అన్నారు. అదేవిధంగా మండల కన్వీనర్ రాథోడ్ సంతోష్ మాట్లాడుతూ, ప్రజా వ్యతిరేక విధానాలను రైతులు, వ్యవసాయ కార్మికులు ఐక్యంగా ప్రతిఘటించాలని పిలుపునిచ్చారు. ఉపాధి హామీ చట్టానికి తగిన నిధులు కేటాయించి, అర్హులైన ప్రతి కుటుంబానికి ఉపాధి కల్పించాలని, వేతనాలను సకాలంలో చెల్లించాలని, చట్టాన్ని బలహీనపరిచే అన్ని చర్యలను వెంటనే ఉపసంహరించుకోవాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. డిమాండ్లు నెరవేర్చని పక్షంలో రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాలను ఉద్ధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు, కార్మికులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# పల్లెటూరి నీ ప్రతిబింబించే పాటల సిడిని ఆవిష్కరించినా ఎమ్మెల్యే బండారు లక్ష్మారెడ్డి..

-పాల్గొన్నా సోమశేఖర్ రెడ్డి,కొత్త రామారావు, కాసం మహిపాల్ రెడ్డి,
-రచయిత నరసింహా రెడ్డి నీ అభినందించినా ఎమ్మెల్యే,నాయకులు..



**కాప్రా మండలం వాస్తవ తెలంగాణ న్యూస్/** గమేడ్చల్ జిల్లా కాప్ర మండలం పశు సంపద తగ్గిపాయె ఆ పశువులన్నీ కనుమరుగాయే.. పశు గ్రాసం లేక తెలంగాణ పల్లెలన్నీ మోడు బారెనో.. అనే పాటల సీడీని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి , టిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, సింగిరెడ్డి సోమశేఖర్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ కొత్త రామారావు ల చేతుల మీదుగా సిడి ఆవిష్కరించారు.. మంగళవారం కుషాయిగూడ సింగిరెడ్డి సోమశేఖర్ రెడ్డి నివాసంలో పాటల సిడి ఆవిష్కరణ జరిగింది.. రచయిత దామరపల్లి నర్సింహారెడ్డి, రచించిన పశు సంపద కరిగిపాయనో పశు గ్రాసం లేక పల్లెలన్నీ మోడు బారెనో. గానం ఆపూర్వ.సంగీతం స్వర కల్పన, ఎడిటింగ్ దండేపల్లి శ్రీను, కామెర, నిర్మాత జక్క రో షిరెడ్డి , ఈ సందర్భంగా ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో గ్రామీణ ప్రాంతాలలో పశు సంపద ఘననీయంగా తగ్గిందని పశు సంపద లేకపోవడం వ్యవసాయ రంగానికి పాడి రంగానికి అత్యంత ప్రమాదశీ పొంచి ఉందని నేడు పశుగ్రాసం లేక పశువులన్నీ కబేలాలకు తరలిపోతున్నాయని వచ్చే తరాలకు పశు సంపద ఎలా ఉంటదో తెలియకుండా పోతుందని, బండారు లక్ష్మారెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు. ప్రతి ఒక్క కుటుంబం పశువును పెంచుకొని భావితరాలకు దిక్సూచిగా నిలవాలని బండారు లక్ష్మారెడ్డి పిలుపునిచ్చారు నేడు పశు సంపద పశువుల పేడ లేకపోవడంతో వ్యవసాయ భూముల్లో విష రసాయనాలు చల్లడం వల్ల విషపు, భూములై మనల్ని తరిమి వేస్తున్నాయని ప్రతి ఒక్క వ్యక్తి ఏదో ఒక రోగం బారిన పడి, తనువును చాలి స్తున్నారని టిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు సింగిరెడ్డి సోమశేఖర్ రెడ్డి అన్నారు. పశుసంపద లేకపోవడం వల్ల, యంత్రాలు వచ్చి పశువులు లేకుండా పశువులు లేకుండా చేశాయని ఆయన తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. మాజీ కార్పొరేటర్ కొత్త రామారావు మాట్లాడుతూ, పశు సంపదపై ప్రభుత్వాలు చిత్త శుద్ధితో వ్యవహరించాలని, పశువులను పరిరక్షిస్తే అవి మనల్ని పరిరక్షిస్తాయి అని అన్నారు ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారులు కాసం మహిపాల్ రెడ్డి, కుమారస్వామి షేర్ మనమ్మ, గంప కృష్ణ గుప్తా, మురళి పంతులు, బొమ్మ అమరేందర్ చింతల విజయ్ కుమార్, జింక రఘు, చిలుకూరి అఖిలేష్ తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు..


# ప్రైమరీ హెల్త్ సెంటర్లను తనిఖీ చేసిన డిఎంహెచ్వో



**నారాయణఖేడ్ వాస్తవ తెలంగాణ న్యూస్** నారాయణఖేడ్ నియోజకవర్గంలోని నిజాంపేట్, మాసన్ పల్లి, కల్హేర్, సుల్తానాబాద్, సిర్గాపూర్ ప్రైమరీ హెల్త్ సెంటర్లను సంగారెడ్డి డిఎంహెచ్వో బుధవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా హాస్పిటల్ రికార్డులను చెక్ చేసి రోగులకు మంచి వైద్యం అదేవిధంగా డాక్టర్లు,సిబ్బంది సహకరించాలని చెప్పారు. అనంతరం మున్సిపల్ ఏర్పాటు చేసిన రివ్యూ మీటింగ్ లో వైద్య సిబ్బందితో మాట్లాడారు. వచ్చే వానాకాలం సీజన్లో సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని, ఎటువంటి సీజనల్ వ్యాధులు సోకకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని చెప్పారు. హాస్పిటల్ పరిసరాలు క్లీన్ అండ్ గ్రీన్ గా ఉండే విధంగా శానిటైజేషన్ సిబ్బంది యాక్టివ్ గా పని చేయాలన్నారు.డిఎంహెచ్వో వెంట డాక్టర్లు ,హెల్త్ అసిస్టెంట్ జట్ల భాస్కర్ తదితరులు ఉన్నారు

# ప్రజల విశ్వాసమే పెద్ద పురస్కారం.. జీడిమెట్లలో ఇన్‌స్పెక్టర్ గడ్డం మల్లేష్ సేవలకు ప్రశంసల జల్లు

-రెండేళ్లుగా సమర్థవంతమైన పోలీసింగ్‌తో ప్రజల మన్ననలు
-నేరాల నియంత్రణ, శాంతిభద్రతల పరిరక్షణలో విశేష కృషి
-బాధితులకు భరోసా.. ప్రజలకు స్నేహపూర్వక పోలీసింగ్
-ప్రతి ఫిర్యాదుపై తక్షణ స్పందనతో ప్రత్యేక గుర్తింపు
-ప్రజల సహకారమే నా విజయానికి బలం: ఇన్‌స్పెక్టర్ గడ్డం మల్లేష్
-సేవాభావంతో పోలీసు శాఖకు గౌరవం తీసుకొచ్చిన అధికారి






**కుత్బుల్లాపూర్, వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి దుర్గారావు...** ప్రజలకు రక్షణ కల్పించడమే ధ్యేయంగా, చట్ట పరిరక్షణే కర్తవ్యంగా భావించి రెండేళ్లుగా జీడిమెట్ల పోలీస్ స్టేషన్ పరిధిలో సమర్థవంతంగా విధులు నిర్వహిస్తున్న ఇన్‌స్పెక్టర్ గడ్డం మల్లేష్ ప్రజల విశ్వాసాన్ని పొందారు. నేరాల నియంత్రణ, శాంతిభద్రతల పరిరక్షణ, బాధితులకు తక్షణ న్యాయం, మానవీయ పోలీసింగ్‌తో ఆయన ప్రజలకు మరింత చేరువయ్యారు. జీడిమెట్ల పోలీస్ స్టేషన్ ఎస్‌హెచ్‌వోగా బాధ్యతలు చేపట్టిన నాటి నుంచి నేరాల నియంత్రణపై ప్రత్యేక దృష్టి సారించిన గడ్డం మల్లేష్, శాంతిభద్రతలకు విఘాతం కలిగించే ఘటనలను ముందుగానే అరికట్టేందుకు కట్టుదిట్టమైన చర్యలు చేపట్టారు. మహిళలు, వృద్ధులు, అత్యవసర పరిస్థితుల్లో ఉన్న బాధితులకు వెంటనే సహాయం అందిస్తూ పోలీసులపై ప్రజల్లో విశ్వాసం పెంపొందించేలా నిరంతరం కృషి చేశారు. ప్రజల సమస్యలను ఓర్పుతో విని, ప్రతి ఫిర్యాదుపై వేగంగా స్పందించడం ద్వారా సమర్థ అధికారిగా ప్రత్యేక గుర్తింపు సంపాదించుకున్నారు.ప్రజల భద్రత, సంక్షేమం, న్యాయ పరిరక్షణే పోలీసు శాఖ ప్రధాన లక్ష్యమనే భావనతో సేవలందిస్తున్న గడ్డం మల్లేష్, చట్ట అమలుతో పాటు మానవీయ కోణానికీ సమాన ప్రాధాన్యం ఇస్తున్నారు. అందుకే ఆయన సేవలను స్థానిక ప్రజలు, ప్రజాప్రతినిధులు, సామాజిక సంస్థల ప్రతినిధులు ప్రశంసిస్తున్నారు.ఈ సందర్భంగా ఇన్‌స్పెక్టర్ గడ్డం మల్లేష్ మాట్లాడుతూ, "ప్రజలు నాపై ఉంచిన విశ్వాసం నాకు మరింత బాధ్యతను గుర్తు చేస్తుందన్నారు. ప్రజల సహకారం లేకుండా సమర్థవంతమైన పోలీసింగ్ సాధ్యం కాదన్నారు. ప్రతి బాధితుడికి న్యాయం అందించేందుకు, ప్రతి పౌరుడు భద్రంగా జీవించేలా శాంతిభద్రతలను కాపాడేందుకు మా బృందం అంకితభావంతో పనిచేస్తుందన్నారు. భవిష్యత్తులో కూడా ఇదే నిబద్ధతతో ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందిస్తాం" అని పేర్కొన్నారు.జీడిమెట్ల పోలీస్ స్టేషన్ పరిధిలో రెండేళ్లుగా ప్రజా సమస్యల పరిష్కారంలో చురుకైన పాత్ర పోషిస్తూ, శాంతిభద్రతల పరిరక్షణలో సమర్థ నాయకత్వాన్ని ప్రదర్శించిన ఇన్‌స్పెక్టర్ గడ్డం మల్లేష్ సేవలు పోలీసు శాఖ ప్రతిష్ఠను మరింత పెంచాయని పలువురు అభిప్రాయపడుతున్నారు. ప్రజలకు భరోసాగా,

బాధితులకు అండగా, న్యాయ పరిరక్షణలో ఆదర్శ అధికారిగా ఆయన కొనసాగాలని స్థానికులు ఆకాంక్ష వ్యక్తం చేస్తున్నారు.

# గణేష్ నగర్‌లో పోచమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్

-అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన మాజీ ఎమ్మెల్యే
-శాలువాతో ఘనంగా సన్మానించిన ఆలయ కమిటీ సభ్యులు
-ప్రజలందరిపై పోచమ్మ తల్లి కృపాకటాక్షాలు ఉండాలని ఆకాంక్ష
-భక్తిశ్రద్ధలతో మహోత్సవాన్ని నిర్వహిస్తున్న కమిటీ సభ్యులకు అభినందనలు



**కుత్బుల్లాపూర్, వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి దుర్గారావు...** కుత్బుల్లాపూర్ మాజీ శాసనసభ్యులు కూన శ్రీశైలం గౌడ్ బుధవారం చింతల్ సర్కిల్ పరిధిలోని గణేష్ నగర్‌లో నూతనంగా నిర్మించిన శ్రీ పోచమ్మ తల్లి దేవాలయంలో నిర్వహించిన విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా పోచమ్మ తల్లిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ అర్చకుల ఆశీర్వాదం స్వీకరించారు. ఆలయ కమిటీ సభ్యులు కూన శ్రీశైలం గౌడ్‌ను శాలువాతో ఘనంగా సన్మానించి తమ అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ, మూడు రోజులపాటు నిర్వహిస్తున్న శ్రీ పోచమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవంలో పాల్గొనడం ఆనందంగా ఉందన్నారు. పోచమ్మ తల్లి దీవెనలు, కృపాకటాక్షాలు ప్రజలందరిపై ఎల్లప్పుడూ ఉండాలని ఆకాంక్షించారు. భక్తిశ్రద్ధలతో మహోత్సవాన్ని ఘనంగా నిర్వహిస్తున్న ఆలయ కమిటీ సభ్యులను అభినందిస్తూ, వారి సేవాభావాన్ని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు లింగం యాదవ్, గెడ్డం రాజేందర్ రెడ్డి, దుర్గారావు, శరత్, బి. యాదగిరి, బాలకృష్ణ, వెంకటేష్ యాదవ్, నరసింహారెడ్డి తదితరులతో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఎస్ఐఆర్ కార్యక్రమం లో నాగారం నాయకులు




**కీసర మండలం వాస్తవ తెలంగాణ న్యూస్/** మేడ్చల్ జిల్లా కీసర మండలం నాగారం డివిజన్ పరిధిలో ఆల్ పార్టీ మీటింగ్ కు హాజరైన బి అర్ ఎస్ నాయకులు ఎస్ ఐ ఆర్ పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గూడూరు ఆంజనేయులు గౌడ్, తెళ్ళ శ్రీధర్, కౌకుట్ల అనంతరెడ్డి, ఎండి పాషా, అక్బర్ బాషా, లింగం, నిమ్మల శ్రీనివాస్, రమేష్, కొట్టే దయాకర్, ఓం ప్రకాష్, సంపత్, విగ్నేష్, మల్లేష్ , మాజీ వార్డ్ సభ్యులు చిన్నం రాజు సాయినాథ్ గౌడ్ పాల్గొనడం జరిగింది.


# గాంధీనగర్ జెడ్పీహెచ్ఎస్ విద్యార్థులకు ఉచిత స్కూల్ కిట్ల పంపిణీ

-రోటరీ క్లబ్ ఆఫ్ జూబ్లీహిల్స్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమం
-విద్యార్థులకు విద్యా సామగ్రి అందజేత
-స్వామి వివేకానంద యూత్ అసోసియేషన్ సమన్వయంతో నిర్వహణ
-విద్యాభివృద్ధికి ప్రతి ఒక్కరూ తోడ్పడాలని పిలుపు




**కుత్బుల్లాపూర్, వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి దుర్గారావు..** 281వ డివిజన్ పరిధిలోని గాంధీనగర్‌లో ఉన్న కాబ్సన్స్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో రోటరీ క్లబ్ ఆఫ్ జూబ్లీహిల్స్ ఆధ్వర్యంలో విద్యార్థులకు ఉచితంగా స్కూల్ కిట్లు పంపిణీ చేశారు. స్వామి వివేకానంద యూత్ అసోసియేషన్ అధ్యక్షుడు జల్దా లక్ష్మీనాథ్ ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించిన ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొని కిట్లను అందుకున్నారు. ఈ సందర్భంగా రోటరీ క్లబ్ ఆఫ్ జూబ్లీహిల్స్ అధ్యక్షుడు చక్రవర్తి రెడ్డి మాట్లాడుతూ, ఆర్థికంగా వెనుకబడిన విద్యార్థులకు విద్యా సామగ్రి అందించడం ద్వారా వారి చదువుకు చేయూత అందించడం తమ సంస్థ లక్ష్యమని తెలిపారు. విద్యార్థులు అందుబాటులో ఉన్న అవకాశాలను సద్వినియోగం చేసుకుని ఉన్నత లక్ష్యాలను సాధించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో రోటరీ క్లబ్ కార్యదర్శి వెంకట్ రెడ్డి, సభ్యులు అభిషేక్, ధనుంజయ్, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు నాగేశ్వరి, ఉపాధ్యాయులు వేణుగోపాల్, విజయశాంతి, శ్రావిక, సుమ, బాబీ, శంకర్‌తో పాటు యువజన సంఘం నాయకులు పాల్గొన్నారు. కార్యక్రమం విజయవంతం కావడానికి సహకరించిన ప్రతి ఒక్కరికీ నిర్వాహకులు కృతజ్ఞతలు తెలిపారు.

# నాగారం లో ఎస్ఐఆర్ కార్యక్రమం లో మాజీ చైర్మన్ చంద్రారెడ్డి..



**కీసర మండలం వాస్తవ తెలంగాణ న్యూస్/** మేడ్చల్ జిల్లా కీసర మండలం నాగారం డివిజన్ 5 వెస్ట్ గాంధీనగర్ కాలనీ ఆధ్వర్యంలో వి ఆర్ ఆర్ అపార్ట్మెంట్ లో ఎస్ఐఆర్ పైన అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయడమైనది. ఈ కార్యక్రమంలో నాగారం మాజీ మున్సిపల్ చైర్మన్ చంద్ర రెడ్డి మరియు మాజీ కౌన్సిలర్ బిజ్జ శ్రీనివాస్ గౌడ్ , వేధా ప్రకాష్ ,బి ఎల్ ఓ నరసింహారెడ్డి, పాల్గొన్నారు. చంద్రా రెడ్డి మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ ఎస్ఐఆర్ వివరాలు తెలుపాలని అదేవిధంగా వారి భూములు సొంత స్థలాలు ఎక్కడ ఉన్నా కూడా వారు ప్రస్తుతం ఎక్కడ నివాసం ఉంటున్నారో అక్కడే ఓటు హక్కు తీసుకోవాలని ఈ సందర్భంగా చంద్ర రెడ్డి తెలిపారు.

